నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 28, ఫిబ్రవరి 2026 16 పేజీలు



# ఇంటికే రాములోరి తలంబ్రాలు..



**ప్రారంభమైన బుకింగ్**
**సీతారాముల కళ్యాణం తిలకించలేని భక్తులకు సౌకర్యం**
**ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏడు డిపో కేంద్రాల్లో బుకింగ్**
**భక్తులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలంటున్న అధికారులు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : శ్రీరామనవమి పర్వదినానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మార్చి 26న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తారు. రామాయణంలో సీత రాముల గురించి వివరించిన సంగతి తెలిసిందే. అయోధ్య రాముడి గా ప్రసిద్ధిగాంచారు. తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

2లో



# 'భారీ' ఆశలు..

## అదృష్టం ఎవరికి వరించినో?

**మున్సిపల్ కో-ఆప్షన్ పదవులపై ఉత్కంఠ..**
**ఒక్కో మున్సిపాలిటీలో నలుగురు కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు రంగం సిద్ధం.. రాజకీయంగా కీలకమైన పదవులు**
**ఎమ్మెల్యేలను మచ్చిక చేసుకునే పనిలో ఆశావాహులు**
**సిఫార్సుల కోసం పరుగులు**
**అధికార పార్టీ నేతల వద్ద లాబీయింగ్ జోరు**

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలోని మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ వేడెక్కింది. ఒక్కో మున్సిపాలిటీలో నలుగురు కో-ఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉండటంతో ఆశావాహుల్లో తీవ్ర పోటీ నెలకొంది. రాజకీయంగా ప్రభావం చూపే ఈ పదవులను దక్కించుకోవడానికి పలువురు నాయకులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ తిరుగుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుం టున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 17 మున్సిపాలిటీలకు, ఒక కార్పొరేషన్ కు ఇటీవలఎన్నికలు జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోత్కూరు, ఆలేరు, భువనగిరి, పోచంపల్లి , చౌటుప్పల్, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు నూతన పాలకవర్గాలు ఈనెల 16న ఎన్నికయ్యారు. ఒక్కొక్క మున్సిపాలిటీ నుంచి నలుగురు కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# భద్రతా లోపాలపై కఠిన చర్యలకు ఆదేశాలు

## నల్లగొండ చౌరస్తా ప్రమాదంపై ఎస్పీ సమీక్ష



2లో

నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27 నార్కట్‌పల్లి పట్టణంలోని నల్లగొండ చౌరస్తా జంక్షన్ వద్ద గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అదుపుతప్పిన లారీ రోడ్డుపక్కన ఉన్న మెడికల్ షాప్‌లోకి దూసుకెళ్లడంతో ప్రాణనష్టం చోటుచేసుకుంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై అధికారులతో చర్చించిన ఎస్పీ, సీసీ కెమెరా ఫుటేజీలను సేకరించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.

# జిల్లాకు భారీ వరం..

**రూ.26.10 కోట్లతో 341 సీసీ రోడ్లకు ఆమోదం**
**ఉపాధి నిధులతో గ్రామీణ రహదారులకు గ్రీన్ సిగ్నల్**
**మండలాల వారీగా పనుల ప్రారంభానికి సిగ్నల్**
**గ్రామాల్లో రాకపోకలకు సౌలభ్యం**
**ఉపాధి అవకాశాలకు ఊతం**

2లో



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.26.10 కోట్ల వ్యయంతో 341 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పరిపాలనా అనుమతి జారీ చేశారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ సమర్పించిన ప్రతిపాదనలు, ప్రజాప్రతినిధుల సిఫారసులను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామాల్లో మట్టి రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు.

# అదృష్టం ఎవరికి వరించినో?

**మున్సిపల్ కో-ఆప్షన్ పదవులపై ఉత్కంఠ..**

**ఆశావాహుల్లో తీవ్ర పోటీ**

**ఒక్కో మున్సిపాలిటీలో నలుగురు కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు రంగం సిద్ధం.. -కౌన్సిలర్, కార్పొరేటర్‌తో సమాన హోదా..**

**రాజకీయంగా కీలకమైన పదవులు**

**ఎమ్మెల్యేలను మచ్చిక చేసుకునే పనిలో ఆశావాహులు**

**సిఫార్సుల కోసం పరుగులు**

**అధికార పార్టీ నేతల వద్ద లాబీయింగ్ జోరు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలోని మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ వేడెక్కింది. ఒక్కో మున్సిపాలిటీలో నలుగురు కో-ఆప్షన్ సభ్యులను నియమించాల్సి ఉండటంతో ఆశావాహుల్లో తీవ్ర పోటీ నెలకొంది. రాజకీయంగా ప్రభావం చూపే ఈ పదవులను దక్కించుకోవడానికి పలువురు నాయకులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ తిరుగుతూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 17 మున్సిపాలిటీలకు, ఒక కార్పొరేషన్ కు ఇటీవలఎన్నికలు జరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోత్కూరు, ఆలేరు, భువనగిరి, పోచంపల్లి ,చౌటుప్పల్, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలకు నూతన పాలకవర్గాలు ఈనెల 16న ఎన్నికయ్యారు. ఒక్కొక్క మున్సిపాలిటీ నుంచి నలుగురు కో ఆప్షన్ సభ్యులు ఎన్నిక అయ్యే అవకాశాలు ఉన్నాయి.

**కీలక హోదాగా కో-ఆప్షన్ సభ్యత్వం...**

మున్సిపల్ చట్టం ప్రకారం, ఎన్నికల్లో ప్రత్యక్షంగా గెలవని మైనారిటీలు, నిపుణులు లేదా సేవా రంగంలో ఉన్న ప్రముఖులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు కో-ఆప్షన్ సభ్యులను ఎంపిక చేస్తారు. వీరికి కౌన్సిలర్ లేదా కార్పొరేటర్‌కు సమాన హోదా ఉంటుంది.

**మున్సిపల్ సమావేశాల్లో పాల్గొనే హక్కు...**

అభివృద్ధి అంశాలపై అభిప్రాయం వ్యక్తం చేసే అవకాశం,స్థానిక రాజకీయాల్లో ప్రభావం చూపే స్థానం,ఇలాంటి ప్రయోజనాలు ఉండటంతో ఈ పదవులపై భారీగా పోటీ ఏర్పడింది. ఆశావాహుల లాబీయింగ్ జోరు.. జిల్లాలోని ప్రధాన మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ పదవుల కోసం అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ జిల్లా అధ్యక్షులను కలుస్తూ సిఫార్సులు కోరుతున్నారు పార్టీకి సేవలు చేసిన వారిని గుర్తించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు గత ఎన్నికల్లో టికెట్ ఆశించి నిరాశ చెందిన నేతలు కూడా ఈ పదవులపై దృష్టి సారించారు మహిళలు, మైనారిటీలు, యువ నాయకులు కూడా పోటీలో ఉన్నారు కొంతమంది ఆశావాహులు తమ సామాజిక వర్గ ప్రాతినిధ్యం ఆధారంగా అవకాశాలు రావాలని వాదిస్తున్నారు.

**అధికార పార్టీలో అంతర్గత పోటీ..**

కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక అధికార పార్టీ పరిధిలోనే జరుగుతుండటంతో పార్టీలో అంతర్గత పోటీ తీవ్రంగా మారింది. ఒకే పదవికి ఐదుగురు నుంచి పదిమంది వరకు ఆశావాహులు ఉన్నారు.

**ఎమ్మెల్యే ల సిఫార్సు కీలకం..**

కొందరు నాయకులు రాష్ట్ర స్థాయి నేతలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నారు దీంతో పార్టీ లోపలే వర్గ పోరు కనిపిస్తోంది.

**పదవుల వెనుక రాజకీయ వ్యూహం..**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు రాజకీయ ప్రాధాన్యం పెరిగింది. ఈ పదవులు పార్టీకి కట్టుబడి పనిచేసే నాయకులను ప్రోత్సహించేందుకు అసంతృప్తి వర్గాలను సంతృప్తి పరచేందుకు సామాజిక సమీకరణ సాధించేందుకు ఉపయోగపడుతు న్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ఆశావాహుల్లో ఉత్కంఠ.. ఎవరికో అదృష్టం...**

ఉమ్మడి జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై ఆశావాహుల్లో ఉత్కంఠ నెలకొంది. చివరకు ఎమ్మెల్యేల సిఫార్సులు, పార్టీ అధిష్టానం నిర్ణయాల ఆధారంగానే ఎంపిక జరగనుంది. దీంతో అదృష్టం ఎవరికి వరించినో?" అన్న ప్రశ్న ఇప్పుడు జిల్లా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



# జిల్లాకు భారీ వరం

**రూ.26.10 కోట్లతో 341 సీసీ రోడ్లకు ఆమోదం**

**ఉపాధి నిధులతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్**

**మండలాల వారీగా పనుల ప్రారంభానికి సిగ్నల్**

**గ్రామాల్లో రాకపోకలకు సౌలభ్యం**

**ఉపాధి అవకాశాలకు ఊతం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.26.10 కోట్ల వ్యయంతో 341 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పరిపాలనా అనుమతి జారీ చేశారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ సమర్పించిన ప్రతిపాదనలు, ప్రజాప్రతినిధుల సిఫారసులను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామాల్లో మట్టి రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెరగనున్నాయి. నియోజకవర్గాల వారీగా భారీ కేటాయింపులు...జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ పనులు మంజూరు చేశారు. ఆలేరునియోజకవర్గంలో 162 పనులకు రూ.13.10 కోట్లు, భువనగిరి నియోజకవర్గంలో 75 పనులకు రూ.6.25 కోట్లు, నకిరేకల్ నియోజకవర్గంలో 33 పనులకు రూ.1.65 కోట్లు, మునుగోడు నియోజకవర్గంలో 51 పనులు రూ.4.30 కోట్లు, తుంగతుర్తి నియోజకవర్గంలో 20 పనులకు రూ.1.80 కోట్ల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. జిల్లాలోని పలు మండలాల్లో భారీగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.వలిగొండ మండలంలో 30 పనులకు రూ.2.80 కోట్లు,నారాయణపూర్ మండలంలో 30 పనులకు రూ.2.40 కోట్లు,రామన్నపేట మండలంలో33 పనులకు రూ.1.65 కోట్లు,తుర్కపల్లి మండలంలో29 పనులకు రూ.2.15 కోట్లు,అడ్డగూడూరు మండలంలో29 పనులు రూ.1.45 కోట్లు,భువనగిరి మండలంలో15 పనులకు రూ.95 లక్షలు,బీబీనగర్ మండలంలో 21 పనులకు రూ.1.65 కోట్లు, మోత్కూరు మండలంలో 7 పనులకు రూ.35 లక్షలు, ఆలేరు మండలంలో 16 పనులకు కోటి 20 లక్షలు ,ఆత్మకూరుమండలంలో 18 పనులకుగాను కోటి 45 లక్షలు , బొమ్మల రామారం మండలంలోతొమ్మిదిపనులకుగాను 55 లక్షలు గుండాల మండలంలో 16 పనులకుగాను కోటి 35 లక్షలు, మోటకొండూరు మండలంలో 19 పనులకుగాను కోటి 75 లక్షలు ,రాజాపేట మండలంలో 17 పనులకుగాను కోటి 50 లక్షలు, యాదగిరిగుట్ట మండలంలో 22 పనులకు గాను రెండు కోట్ల 15 లక్షలు ,పోచంపల్లి మండలంలోతొమ్మిదిపనులకుగాను 85 లక్షలు, రామన్నపేట మండలంలో 33 పనుల కుగాను కోటి 65 లక్షలు, చౌటుప్పల్ మండలంలో 21 పనులకు గాను ఒక కోటి 90 లక్షలు, అడ్డగూడూరు మండలంలో 29 పనులకు గాను కోటి 45 లక్షలు చొప్పున నిధులు మంజూరి అయ్యాయి. గ్రామీణాభివృద్ధికి కీలక ముందడుగు..ఈ సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామాల్లో రవాణా సమస్యలు తగ్గి, విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలు సులభంగా అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఏర్పడే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. అదే సమయంలో ఉపాధి హామీ పథకం ద్వారా స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు కూడా కలుగనున్నాయి.త్వరలో పనుల ప్రారంభం.. పనులను త్వరితగతిన ప్రారంభించి, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, గ్రామీణ అభివృద్ధికి మరింత ఊతం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

**ఇంటికే రాములోరి తలంబ్రాలు**

# ప్రారంభమైన బుకింగ్

**సీతారాముల కళ్యాణం తిలకించలేని భక్తులకు సౌకర్యం**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏడు డిపో కేంద్రాల్లో బుకింగ్**

**భక్తులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలంటున్న అధికారులు**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** శ్రీరామనవమి పర్వదినానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మార్చి 26న శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తారు. రామాయణంలో సీత రాముల గురించి వివరించిన సంగతి తెలిసిందే. అయోధ్య రాముడ గా ప్రసిద్ధిగాంచారు. తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భద్రాచలం వెళ్తారు. ప్రభుత్వం తరఫున కూడా సీతారాముల కళ్యాణం సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. ఈ క్రమంలోనే భద్రాచలంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాలకు ఎంతో విశిష్టత ఉన్నది. కళ్యాణం సందర్భంగా స్వామి అమ్మవారిపై పోసే తలంబ్రాలు భక్తులు కావాలని కోరుకుంటారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం లాజిస్టిక్స్ ద్వారా ఇంటి వద్దకే తలంబ్రాలు సరఫరా చేసేందుకు తెలంగాణ ఆర్టీసీ సిద్ధమైంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు బస్సు డిపోల ద్వారా తలంబ్రాలను ఇంటి వద్దకే సరఫరా చేయనున్నారు. కోదాడ, మిర్యాలగూడ, దేవరకొండ, నల్లగొండ, సూర్యాపేట, యాదగిరిగుట్ట, నార్కెట్పల్లి డిపోల ద్వారా తలంబ్రాలు సరఫరా చేసేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు బుకింగ్ ప్రారంభమైంది. ఆయా బస్సు డిపో కేంద్రాలతో పాటు లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి తలంబ్రాలను బుకింగ్ చేసుకోవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు నేరుగా ఆర్టీసీ వెబ్సైట్లో ప్రసాదాలు బుకింగ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా లాజిస్టిక్స్ మార్కెటింగ్ సిబ్బంది బుకింగ్ పుస్తకాలతో భక్తుల వద్దకే వెళ్లేందుకు సిద్ధమయ్యారు. భక్తుల సౌకర్యార్థం ఇంటి వద్దకే తలంబ్రాల పంపిణీ చేపట్టినందున సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ రీజియన్ ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. తలంబ్రాల బుకింగ్ కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు కూడా అందుబాటులో ఉంచారు. మిర్యాలగూడ, కోదాడ బస్సు డిపోల ద్వారా తలంబ్రాలు బుక్ చేసుకునేం దుకు మొబైల్ నెంబర్ 91542 98693 కి సంప్రదించాలన్నారు. దేవరకొండ, నల్లగొండ బస్సు డిపో కేంద్రాల్లో తలంబ్రాలు బుక్ చేసుకునేందుకు మొబైల్ నెంబర్ 91542 98694 కు సంప్రదించా లన్నారు. సూర్యాపేట, యాదగిరిగుట్ట బస్సు డిపోల కేంద్రాల ద్వారా తలంబ్రాలు బుక్ చేసుకునేందుకు మొబైల్ నెంబర్ 91542 98695 కు సంప్రదించాల్సి ఉంటుంది. రీజియన్ పరిధిలో మొబైల్ నెంబర్ 91542 98690 కు సంప్రదించాలి. లాజిస్టిక్స్ కేంద్రాల్లో ఆర్టీసీ అధికారులు బ్యానర్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది భక్తులకు ప్రచారం ద్వారా తెలియ పరుస్తున్నారు. భద్రాచలంలో సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. దూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్లాలంటే ఇబ్బంది కలుగు తుంది. ఈ క్రమంలోనే భక్తుల సౌకర్యార్థం సీతారాముల కళ్యాణం తలం బ్రాలను ఇంటికే పంపించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. రెం డు రోజులుగా ఆయా బస్సు డిపో కేంద్రాల్లో లాజిస్టిక్స్ కేంద్రాల్లో బుకిం గ్లు ప్రారంభమయ్యాయి. తలంబ్రా లకు ప్రాధాన్యత ఉండటంతో గత సంవత్సరం కూడా ఆర్టీసీ అధికారులు బుకింగ్ చేసుకున్న వారికి ఇంటికే తలంబ్రాలను పంపారు. ఈ సంవత్స రం కూడా భక్తుల సౌకర్యా ర్థం నెల రోజులు ముందుగానే బుకింగ్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చారు.

## నల్లగొండ చౌరస్తా ప్రమాదంపై ఎస్పీ సమీక్ష

**భద్రతా లోపాలపై కఠిన చర్యలకు ఆదేశాలు**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27** నార్కట్‌పల్లి పట్టణంలోని నల్లగొండ చౌరస్తా జంక్షన్ వద్ద గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అదుపుతప్పిన లారీ రోడ్డుపక్కన ఉన్న మెడికల్ షాప్‌లోకి దూసుకెళ్లడంతో ప్రాణనష్టం చోటుచేసుకుంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై అధికారులతో చర్చించిన ఎస్పీ, సీసీ కెమెరా ఫుటేజీలను సేకరించి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సంఘటన స్థలంలో రోడ్డు నిర్మాణ లోపాలు, ట్రాఫిక్ నియంత్రణలో ఉన్న సమస్యలు, హెచ్చరిక బోర్డుల కొరత వంటి అంశాలను పరిశీలించిన ఎస్పీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించారు. తీసుకోవాల్సిన చర్యలు: జంక్షన్ వద్ద స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు హెచ్చరిక బోర్డుల పెంపు రాత్రివేళల్లో సమర్థవంతమైన లైటింగ్ వ్యవ స్థట్రాఫిక్ సిబ్బంది పర్యవేక్షణ బలోపేతం వంటి చర్యలను అత్యవసరంగా అమలు చేయాలని ఆర్‌బి అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఎస్పీ సానుభూతి తెలియజేస్తూ, వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.ఆయన వెంట నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్.ఐ విష్ణు, స్థానిక సర్పంచ్ భరత్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## ఏపూర్ వాసి వలిగొండ నరసింహకు డాక్టరేట్

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన వలిగొండ నరసింహకు ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మా నియా విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టర్ ఎం.రమణ పర్యవేక్షణలో డిమాండ్ ఫర్ స్టేట్ అటానమీ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ఇండియన్ ఫెడరల్ సిస్టమ్ ఎ స్పెషల్ స్టడీ ఆన్ తమిళనాడు స్టేట్ అనే అంశంపై నరసింహ పరిశోధన పూర్తి చేసి సమర్పించారు. ఈ పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం అధికారులు ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. పొలిటికల్ సైన్స్‌లో యూజీసీ నెట్ అర్హతతో పాటు తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్ (సెట్) కూడా ఉత్తీర్ణులయ్యారు. నరసింహ డాక్టరేట్ సాధించడం పట్ల ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థి సంఘాల నాయకులు, గ్రామస్తులు, మిత్రులు తదితరులు అభినందించారు. ఈసందర్భంగా నరసింహ మాట్లాడుతూ పీహెచ్‌డీ పూర్తి చేయడంలో సహకరించిన తన గైడ్ డాక్టర్ ఎం. రమణతో పాటు అధ్యాపక వర్గానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బేటీ బచావో - బేటీ పడావో అవగాహన కార్యక్రమం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27**



బాలికల భవిష్యత్తు బాగుండాలంటే సమాజం మొత్తం చైతన్యంతో ముందుకు రావాలని ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు హిమజ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో – బేటీ పడావ్లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాలికల సాధికారత, విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, సోషల్ మీడియా వినియోగం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వ హించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన పరిణా మాలు, విద్య ద్వారా బాలికలు సాధించగల విజయాలపై ఉపాధ్యాయులు వివరణాత్మకంగా తెలియజేశారు. అదేవిధంగా సోషల్ మీడియా వల్ల కలిగే లాభాలు, నష్టాలు మరియు మాదకద్రవ్యాల ప్రమాదాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో భాగంగా బాలికలకు బాల్య వివాహాలు మరియు సోషల్ మీడియా ప్రభావంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రధమ, ద్వితీయ బహుమతులను పాఠశాల ప్రిన్సిపాల్ హిమజ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థినుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు నిర్మల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**చిట్యాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** స్థానిక పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సమిష్టిగా రూపొందించిన జాతీయ సైన్స్ దినోత్సవం పోస్టర్ ను శుక్రవారం పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బోడ సుశీల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పాఠశాలలో శనివారం నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోణం శ్రీనివాస్, ఎ.పద్మజ, సిహెచ్. ప్రసన్న, ఎన్.సరళ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**చిట్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై ఉన్న పంతంగి టోల్ ప్లాజా వద్ద వివిధ విభాగాలలో పనిచేసిన ఉద్యోగులు, కార్మికులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఒకే చోట కలిసి పనిచేసిన తోటి కార్మికుడి కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకున్న వారు, తమ వంతు సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. చిట్యాల పట్టణంలోని తొమ్మిదో వార్డుకు చెందిన మునుగోటి వెంకన్న (35) పంతంగి టోల్ ప్లాజా వద్ద ఉద్యోగిగా పనిచేస్తూ ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. ఆయన మరణంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన సహచరులు స్పందించారు. వెంకన్నతో కలిసి పనిచేసిన ఉద్యోగులు, కార్మికులు కలిసి స్వచ్ఛందంగా లక్ష రూపాయలను సేకరించారు. సేకరించిన ఆ మొత్తాన్ని ఆయన కుమార్తె రేణుక పేరుతో పోస్టల్ డిపాజిట్ చేసి, సంబంధిత పత్రాలను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి టోల్ ప్లాజా ఉద్యోగులు పాల్గొని వెంకన్న కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. వారి ఈ సహకారాన్ని స్థానికులు అభినందించారు.

## కట్టంగూరులో మార్చి ౹న ఉచిత మెగా వైద్య శిబిరం

**కట్టంగూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త,**

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూరు కింగ్స్ మరియు నవ్య హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు. కట్టంగూరు గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. షుగర్, బి.పి., గుండె పరీక్షలు , థైరాయిడ్ టెస్టులు ఉచితంగా చేయబడతాయని నిర్వాహకులు తెలిపరు. కట్టంగూరు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్, కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, క్లబ్ కార్యదర్శి పోగుల రాములు, కో ఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, కోరారు. మరిన్ని వివరాలకు 9959501027, 8886230230 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## అభిమానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27**



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన రవిచంద్ర నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేకంగా హాజరై తన అభిమానికి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త ఇంటి ఆరంభం కుటుంబానికి సంతోషాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. రవిచంద్ర కుటుంబాన్ని అభినందిస్తూ సమాజంలో ఇలాంటి శుభకార్యాలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.వేడుక ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.కార్యక్రమానికి స్థానిక నాయకులు, యానాల అశోక్ రెడ్డి,టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు నడింపల్లి మహేష్, బొబ్బిలి దేవేందర్,మేడబోయిన అభి, వడ్డేపల్లి నాగరాజు, బైరాజు, పెరుమల రవి, జానీ,సందీప్, రవి, జెట్టి వెంకన్న, దుబ్బ రవి, బెల్లి సందీప్ తదితర బంధువులు, స్నేహితులు హాజరై గృహయజమానికి శుభాకాంక్షలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు



## వాహన తనిఖీలలో ఇసుక ట్రాక్టర్ సీజ్

**హుజూర్ నగర్ క్రైమ్ , ఫిబ్రవరి 27 , ప్రభాతవార్త:**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసుల వాహన తనిఖీల్లో సీజ్ చేశారు. ఎస్ ఐ మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ మండల పరిధిలోని గోపాల పురం శివారులో శుక్రవారం తెల్లవారు జామున వాహనాల తనికీలు చేస్తుండగా కోదాడ మండలం చిమ్మిర్యాల సమీపంలోని పాలేరు వాగు నుండి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మోహన్ బాబు తెలిపారు.

## చెట్టుకు ఢీకొన్న కారు, నలుగురికి తీవ్ర గాయాలు

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**





మోత్కూర్ మండలం పరిధిలోని పాటిమట్ల గ్రామంలో ప్రమాదకర మూలమలుపు వద్ద గురువారంరాత్రి మోత్కూరు నుంచి ఒక ఫంక్షన్‌కు వెళ్లి తిరుమలగిరి వైపు వెళ్తున్న షిఫ్ట్ కారు పాటిమట్ల గ్రామంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి.కారు ఓవర్ స్పీడ్‌లో ఉండటమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉండగా, అందరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు . ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదకర మూల మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు వేయాలని, రహదారి విస్తరణ చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ సూదిరెడ్డి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27**



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన చిట్యాల రవిచంద్ర నూతన గృహప్రవేశ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి. మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి. హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రవిచంద్ర కుటుంబానికి కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, ఆనందాన్ని పంచుకునే ఇలాంటి శుభకార్యాలు అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది.

# గ్రానైట్స్ అనుమతులకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

**అనంతగిరి ఫిబ్రవరి 27 ప్రభాత వార్త:** మండల పరిధిలోని మొగలాయికోట గ్రామ శివారులో గల కెఎస్ఆర్,వెంకటసాయి గ్రానైట్స్ తవ్వకాలపై శుక్రవారం జాయింట్ కలెక్టర్ సీతారామారావు,కాలుష్య నియంత్రణ మండలి అధికారి వెంకన్న ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.పర్యావరణ అనుమతుల కోసం కెఎస్ఆర్,వెంకటసాయి గ్రానైట్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు.దీనిపై ప్రాతిపదిక గ్రానైట్ తవ్వకాల ప్రదేశంలో ప్రజలతోపాటు రైతులకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లింగ రామ తారక సత్యనారాయణ రెడ్డి తోపాటు లింగ ఫౌండేషన్ చైర్మన్ లింగ రాఘవరెడ్డి మాట్లాడుతూ గ్రానైట్ తవ్వకాల పనుల్లో గ్రామానికి చెందిన కొంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని గ్రామస్థులు జేసీని కోరారు.అదే విధంగా క్వారీల తవ్వకాల చుట్టు



పక్కల దుమ్ము కాలుష్యం కారణంగా నష్టం జరిగే తమకు,పంట పొలాలకు పరిహారం చెల్లించాలని రైతులు జేసీని కోరారు.గని ప్రదేశానికి వాహనాల రాకపోకల సందర్భంగా రహదారులు దెబ్బతింటాయని,వాటికి కూడా పరిహారం చెల్లించాలన్నారు.అలాగే దుమ్ము వల్ల గ్రామంలోని ఇళ్లు పాడవుతాయని ఈ మేరకు గ్రామ అభివృద్ధి కొరకు డబ్బు చెల్లించాలని జేసీని కోరారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ఎన్జీవో ప్రతినిధులు మాట్లాడుతూ గ్రానైట్ తవ్వకాల సందర్భంగా వాతావరణ కాలుష్యం నివారించేందుకు తవ్వకాల ప్రదేశం చుట్టూ శానిటేషన్ ఏర్పాటు చేయాలని,గ్రామంలోని దివ్యాంగులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు గ్రానైట్స్ కంపెనీ కంపెనీ ప్రతినిధులకు సూచించారు.అనంతరం జేసీ సీతారామారావు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాలను రికార్డు చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని, గ్రామానికి చెందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని,వాహనాల రాకపోకల వల్ల కాలుష్యం ఏర్పడకుండా ప్రతిరోజు రహదారులపై నీళ్లు చల్లించాలని, గ్రామంలోని పాఠశాలల,దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని,గ్రానైట్ చుట్టు ప్రాంతమంతా శానిటేషన్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ హిమబిందు,డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్,ఎస్సై నవీన్ కుమార్,వివిధ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సంగమం....

**.....50 ఏళ్ల క్రితం విద్యార్థులు**

**నేడు ఒకే చోట......**



**కోదాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** స్థానిక కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో 1974 76 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సి ఈ సి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం కోదాడ పట్టణంలో సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రి ప్రగడ భారత రావు, సిహెచ్ ప్రభాత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ మానవ సంబంధాలు కనుమరుగుతున్న నేటి సమాజంలో 50 ఏళ్ల క్రితం తమ వద్ద చదువుకున్న విద్యార్థులు తిరిగి తమను కలుసుకోవడం అభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాలలో తమ జీవితాలలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మనవలు మనవరాళ్లతో గడుపుతున్న పూర్వ విద్యార్థులు తమను గుర్తు పెట్టుకొని సత్కరించటం మరిచిపోలేని సంఘటనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆలింగనం చేసుకోవడంతో పాటు కుటుంబ వివరాలను అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. చదువుకునే రోజులలో జరిగిన సంఘటనలను నెమరు వేసుకున్నారు. ఈ వేడుకలో ఆంగ్లో ఉపన్యాసకులు మేరీ కుట్టి జోసెఫ్ పూర్వ విద్యార్థులు కేసన్ ప్రసాద్, చెన్నకేశవరావు, వెంకటాద్రి, ప్రభాకర్, కృష్ణారెడ్డి, బిక్షం, నాటి బోధ నేతర సిబ్బంది అల్లా బిక్షం, బహదూర్, నారాయణలు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్దేశ్య పూర్వకంగానే రీ పోస్టుమార్టం ఆలస్యం....

**.ఎస్సీ కమిషన్ నోటీసులు ఇచ్చేదాకా**
**కదలని పోలీసు యంత్రాంగం**
**రాజేష్ కుటుంబాన్ని పరామర్శించే**
**తీరికలేని మంత్రి ఉత్తమ్**
**పూర్తి న్యాయం జరిగేంత వరకు**
**ఎమ్మార్పీఎస్ ఉద్యమం**
**ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ.**



**కోదాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పోలీసులు ఉద్దేశపూర్వకంగానే కర్ల రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేసేందుకు ఆలస్యం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలో ఎయిమ్స్ వైద్యులచే రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజేష్ మరణించిన వారం రోజుల లోపే రీపోస్టు మార్టం చేసినట్లయితే మృతికి గల కారణాలు స్పష్టంగా తెలిసేవన్నారు. కాలం గడిచే కొద్దీ మృతదేహం కుళ్ళిపోయి ఒంటిపై ఉన్న గాయాలు కనపడకుండా పోతాయనే దురుద్దేశంతోనే 100 రోజులపాటు కాలయాపన చేశారని విమర్శించారు. జాతీయ ఎస్సీ కమిషన్ వంద రోజుల క్రితమే రీపోస్టుమార్టం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పోలీసు యంత్రాంగం బేఖాతరు చేయడం వెనక కుట్ర దాగి ఉందన్నారు. కమిషన్ నోటీసులు ఇవ్వడంతో ఇప్పుడు పోలీసులు హడావిడిగా పోస్టుమార్టం నిర్వహించారని, ఇప్పటివరకు ఎందుకు మౌనంగా ఉన్నారో పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులకు కొమ్ము కాయడానికే నని దుయ్యబట్టారు. నివేదికలో కేవలం వాస్తవాలు మాత్రమే స్పష్టీకరించాలని , దానిని కూడా ప్రభావితం చేసేందుకు చూస్తే మాత్రం అన్ని ఆధారాలతో వారి కుట్రను బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. బీబీనగర్ ఎయిమ్స్ వైద్యులు అందించే నివేదికను బట్టి తమ కార్యాచరణ ఉంటుందన్నారు. రాజేష్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదన్నారు. వారానికి రెండు విడతలు కోదాడ, హుజూర్నగర్ కు కలియతిరిగే భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కు రాజేష్ కుటుంబాన్ని పరామర్శించే తీరిక లేకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం వ్యక్తం చేస్తూ చిలుకూరు ఎస్సై సురేష్ ని కాపాడేందుకేనన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏపూరి రాజు,కొండపల్లి ఆంజనేయులు, నరేష్ మాదిగ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరణ



**నడిగూడెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల విద్యాశాఖ అధికారిగా వల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం సత్యనారాయణ శుక్రవారం స్థానిక ఎమ్మార్సీలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాజ ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, రామదాసు, నాగరాజు, బాబు, సుబ్బారావు, రాజశేఖర్, రామారావు, గురు స్వామి, గోవర్ధన్, అంజన్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ

**నడిగూడెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** :మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఇంటర్మీడియట్ బోర్డు స్క్వాడ్ బృందం, డెక్ సభ్యులు శుక్రవారం తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరుతెన్నులు పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. శుక్రవారం ప్రథమ సంవత్సరం ఇంగ్లీషు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. నేడు ద్వితీయ సంవత్సరం ఇంగ్లీషు పరీక్ష జరగనుంది. ఎస్సై అజయ్ కుమార్ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## రైతు భరోసా అమలులో విఫలం

**నడిగూడెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రైతు భరోసా పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. యాసంగి సీజన్ రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. మరో నెల రోజులు గడిస్తే వరి కోతలు ప్రారంభమవుతాయని అయినప్పటికీ రైతు భరోసా అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. ఈనెల 23న జరిగిన క్యాబినెట్ సమా వేశంలో కూడా రైతు భరోసా విషయమై చర్చించకపోవడం చూస్తే ప్రభుత్వ ము ఈ పథకాన్ని అమలు చేయడము కష్టమే అని అనిపిస్తుంది అ న్నా రు. రైతులు సొంతంగా పెట్టుబడి పెట్టుకుని యాసంగి సీజన్లో వరి సా గు చేశారని అన్నారు. రైతులు ఆందోళనలు చేపట్టినప్పటికీ ఫలితం లే కుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా అమలు విష యం లో ప్రభుత్వము స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ

**నడిగూడెం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



మండలం లోని ఎంపీపీ ఎస్ రత్నవరం పాఠశాలను శుక్రవారం ప్యానల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించారు. పాఠశాలల్లోని రిజిస్టర్లను, రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని తరగతి గదుల బోధన ను పరిశీలించారు. విద్యార్థులు చదవడం, రాయడం లో సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. నూతన బోధనా పద్ధతులను పాటించాలన్నారు. టీం లీడర్ కట్కూరి మధుసూదన్ రెడ్డి సభ్యులు మధు, బ్రహ్మచారి లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మందా పుల్లయ్య, ఉపాధ్యాయురాలు మొలుగూరి కరుణ , సి ఆర్ పి నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

: మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. మున్సిపాలిటీ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. మున్సిపాలిటీ లో 15 వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి సరఫరా కు సంబంధించిన ఫైల్ పై చైర్ పర్సన్ తొలి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొని చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వచ్చి మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దశల వారి గా అభివృద్ధి చేస్తామని, పారిశుద్యం, మంచినీటి సరఫరా కు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. 48



వార్డులలో వున్న సమస్యలు తెలుసుకుంటామని, కౌన్సిలర్ లతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని . శివారు ప్రాంతాలలో మోలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. సుందరమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ హన్మమంతరెడ్డి, ఇ ఇ కిరణ్, , డి ఇ సత్యారావు, టిపివో ఉయ్యాల సోమయ్య, ఆర్వో కళ్యాణి, సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, ఎస్ ఎ స్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మెప్మా ఇంఛార్జ్ శ్వేత, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవలు వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి

**హాలియా (తిరుమలగిరి సాగర్) ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

: రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన తిరుమలగిరి సాగర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూమి రికార్డులు, పహాణీలు, ఆర్ఓఆర్ ఫైళ్లు, మ్యూటేషన్ దరఖాస్తులు, ధరణి భూభారతి నమోదు వివరాలను పరిశీలించారు. తనిఖీ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణ పద్ధతిపై సూచనలు చేస్తూ, డిజిటల్ నమోదులను సకాలంలో అప్డేట్ చేయాలని చెప్పారు. రెవెన్యూ సేవలు



పారదర్శకంగా, వేగవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కార స్థితిని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు సమయానికి సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తహసీల్దార్ అనీల్ తదితరులు ఉన్నారు.




## ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**హాలియా, ప్రభాతవార్త,ఫిబ్రవరి 27:**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షి త ప్రయాణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హాలియా పట్టణ కేంద్రంలో అర్రివ్, అలీవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో, బస్సు, లారీ మరియు ఇతర వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం డ్రైవర్ల నిరక్ష ్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు చూపు సమస్యలను నిరక్ష ్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో చూపు సమస్యల కారణంగా ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. .ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ హాలియా పట్టణ కేంద్రంలో ఇటువంటి ప్రజా ప్రయోజన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, డ్రైవర్లు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని కోరారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలను ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ సురక్షి త ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుతోందనీ, ఈ ప్రమాదాలను ప్రజల సహకారంతోనే గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీష్ రెడ్డి, నాగార్జున సాగర్ సీఐ శ్రీను నాయక్, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, రాజా ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, పిల్లి ఆంజనే యులు ప్రసాద్ నాయ క్ చిట్టిపోలు కరుణాసాగర్ నాయకులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, చంద్రారెడ్డి, పోలే డేవిడ్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, లయన్స్ క్లబ్, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులు,ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన బాధిత కుటుంబాలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ శిల్ప సంపదను, సంస్కృతిని కాపాడాలి

### ప్రముఖ రచయిత పున్నా కృష్ణమూర్తి

**నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి, 27:**

నాగార్జునసాగర్ ఇరువైపులా ఉన్న బౌద్ధ శిల్ప సంపదను, ఆచార్య నాగార్జున కాలమనాటి శిల్ప సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందని ప్రముఖ రచయిత పున్న కృష్ణమూర్తి అన్నారు. నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో దాసి సుదర్శన్ స్మారక చిత్ర కళానిలయం లో శుక్రవారం నాడు ధరణికోట నాగార్జునకొండ శిల్పకళ పై పరిశోదాత్మక పుస్తకం "అమరావతి ఆర్ట్ "ను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అమరావతి ఆర్ట్స్ (ధరణికోట), నాగార్జున కొండల చారిత్రక ప్రాముఖ్యతని కొనసాగించాలని కోరారు. ఆచార్య నాగార్జున కి సంబంధించిన శిల్పాలు లండన్ లోని మ్యూజియంలో అమరావతి ఆర్ట్ గ్యాలరీ పేరున వేలాది మందిని ఆకట్టుకుంటున్నాయని, ఇటువంటి శిల్ప సంపదకు నాగార్జునసాగర్ లో గుర్తింపు లేకపోవడం బాధాకర విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అమరావతి, నాగార్జునకొండ చరిత్రతో సంబంధం ఉన్న సంస్థలు, వ్యక్తులు, రాజకీయపక్షాలు, రచయితలు, కవులు ఈ సంస్కృతిని, సంప్రదాయాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం మట్టి మనిషి వేలేపల్లి పాండురంగారావు, గ్రంథాలయ



ఉద్యమనాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింహా మాట్లాడుతూ దాసి సుదర్శన్ కళా నిలయంలో కళలు, సాహిత్యము, శిల్పకళలపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఏప్రిల్ 1వ తేదీన దాసి సుదర్శన్ రెండవ స్మారక వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు. అన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సుదర్శన్ స్మారక కళానిలయం చైర్మన్ మోహన్ రాజు, సమత ప్రసాద్, కిరణ్మయి, విష్ణుమూర్తి, బాల ఈశ్వర్, స్వతంత్ర, గురువయ్య, సర్వారెడ్డి, టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులుపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 24 గంటల్లో తక్షణమే రిమాండ్ చేయాలని రజక సంఘం మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం టౌన్‌అధ్యక్షులు భూష రాజుల కృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న నేటికీ దళిత, గిరిజన, మైనార్టీ, బడుగు బలహీన వర్గాలపై దాడులు, హత్యలు అత్యాచారాలు, సాంఘిక బహిష్కరణలు కొనసాగుతున్నాయని, పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టంచడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు, ఎస్సీ నాయకులు ఆదాసు విక్రమ్. మాదిగ మాట్లాడుతూ దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మోనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని, ఈ ఘటనలో పాల్గొన్న వాళ్లందర్నీ తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఊర శ్రీనివాస్ .సిరికొండ మధు. దళిత సంఘం నాయకుడు ఆదాస విక్రం, కిషోర్, రామదాసు, అందుగుల రాజీవ్, వీరబాబు, సాంబశివరావు, నరసింహారావు (చిన్ని), గుంటి కోటేశ్వరరావు, ప్రభాకర్., యాది,.చుక్క కిషోర్, , నరేష్, పిన్నింటి అప్పారావు, గులాబి తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం అక్రమాలపై క్రిమినల్ కేసులు తధ్యం

చండూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

ప్రజా పంపిణీలో అక్రమాలను ఉపేక్షి ంచే ప్రసక్తే లేదని పౌరసరఫరాలశాఖ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన చండూరులో మాట్లాడుతూ గిడ్డంగి నుంచి స్టాక్ రవాణా మొదలు రేషన్‌షాప్‌లకు చేరే వరకు వాహనాల కదలిక జిపిఎస్‌తో అనుసంధానం అయ్యి ఉంటుందని తెలిపారు. కొందరు డీలర్లు స్టాక్‌ను దిగుమతి చేసుకోవడం లో దురాలోచనతో వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చౌకదుకాణాన్ని తనిఖీ చేసి. అక్రమాలకు చెక్ పెట్టడమేగాక, అవసరమైతే క్రిమినల్ కేసుల నమోదుకుసైతం వెనకాడే ప్రసక్తి లేదని ఆయన తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వరస్వామి జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

చండూరురూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల తుమ్మలపల్లి రామలింగేశ్వర బ్రహ్మోత్సవాల జాతర ఆహ్వాన పత్రికను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆలయ ధర్మకర్త బోయపల్లి రాములుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, సుంకరి శివనారి, బురకల ఎలక్షన్, కటికం శ్రీనివాస్‌రెడ్డి, అబ్బనబోయిన అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం మార్నింగ్ వాక్

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

చండూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్ బుషిపాక వాసులు కలిసి శుక్రవారం మార్నింగ్ వర్క్ చేస్తూ ప్రజలను పలకరిస్తూ వార్డులో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ, వాటిని పరిష్కారం చేస్తామంటూ హామీ ఇస్తూ , తక్షణ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తూ వార్డులో తిరుగుతూ మార్నింగ్ వాక్ చేశారు. ప్రజలు చెప్పిన సమస్యలు వింటూ 2వ వార్డులో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇండ్ల మధ్య ఉన్న పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తగా తీసుకోవాలని, అదేవిధంగా చెత్తను రోడ్లపై, డ్రైనేజీలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం అందరం పూర్తి ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. మున్సిపల్‌లో ఉన్న ప్రతి వార్డులో మార్నింగ్ వాక్ చేస్తూ పారిశుధ్యం పైన ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. రోడ్ల పైన మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. అతి త్వరలోనే సిసి రోడ్లను, డ్రైనేజీల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకాలపు ఆంజనేయులు, బోడ విజయ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం



కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మల్లేపల్లి గ్రామపంచాయతీలో ఐదు రోజుల పాటు నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన వార్డుసభ్యులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వ్యవస్థ, వార్డు సభ్యుల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ తదితర అంశాలపై ట్రైనింగ్ ఆఫీసర్లు సవివరంగా అవగాహన కల్పించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమంలో మల్లేపల్లి ఎంపీడీవో, సర్పంచ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వార్డుసభ్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, సమయానికి పరిష్కారం చూపడం వార్డుసభ్యుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్లు, నవీన్, మధుసూదన్, సేవాలాల్, మండలస్థాయి అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ ల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



కోదాడ టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

విద్యార్థులు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన కలల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ విద్యార్థులకు సూచించారు. స్థానిక పి ఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లారు. తెలంగాణా విద్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిచారు. కార్యక్రమం లో కేరళ సంప్రదాయ మోహిని అట్టం ప్రదర్శనను జాతీయ కళాకారిణి డాక్టర్ రేజిత రవి ప్రదర్శిచ్చినారు. అనంతరం ఎం ఈ ఓ సలీమ్ షరీఫ్ విద్యార్థులను ఉదేశ్యంచి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు భారతదేశ సంస్కృతి సంప్రదాయలపై అవగాహనా కలిగివుండాలన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నాట్య రంగలో ఏంచుకొని రాణిఓ చాలని సూచించారు. కార్యక్రమం లో జాతీయ కళాకారిణి విద్యార్థులకు నాట్య బంగిమాలను విద్యార్థులచేత చేయించినరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



కొండ మల్లేపల్లి మండల పరిధిలో చింతకుంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చెయ్యనున్న చేపూరి సంజీవ కుమార్‌కు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని సంజీవకుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, రిటైర్మెంట్ అనంతరం జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. కార్యక్రమంలో చింతకుంట్ల మహిళా మండల అధ్యక్షురాలు కమ్మంపాటి వెంకటమ్మ, ఉపసర్పంచ్ దాసరి బాలకృష్ణ, వార్డు మెంబర్లు కాలాగోని రమేష్, గ్యార గిరిబాబు, ఏకుల మల్లమ్మ, పంది నగేష్, ఏకుల వినోద్, శవ్వా మదర్, ఎదుల్ల ఎల్లయ్య, సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే రాజన్న..

చండూర్‌రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

వేసవిలో జాతర సమయంలో నీరు లేక అల్లాడుతున్న గ్రామస్తులకు తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చెప్పగానే శుక్రవారం బోర్లు వేయించి మంచి నీటి సమస్యను తీర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి గ్రామస్తులంతా ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.....

చండూర్‌రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

చండూరు మండలంలోని పడమటి తాళ్ల గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గురజాల ధనయ్య ఆధ్వర్యంలో



శుక్రవారం విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులుగా విద్యాబోధనలు చేసి పలువురుని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మునగాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు. చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాఠశాల శోభన్ బాబు, డాక్టర్ పూజ , ప్రధానోపాధ్యాయులు సత్తూరి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరాం నాగార్జున, పి. వీరస్వామి, జె వెంకటేశ్వర్లు, సీఆర్పీ కె. కోటేశ్వరరావు, ఎం. వెంకన్న, సిబ్బంది పి. రవి, అంగన్వాడీ టీచర్ రమణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు



మునగాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

:మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా మునగాల పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు నాఖాబంది నిర్వహించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రభుత్వం రోడ్డు భద్రత పట్ల అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసుకున్నప్పటికీ అనేక చోట్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ రోడ్డు ప్రమాదాలకు కారణం వాహనదారులు ప్రజల అజాగ్రత్త, మానవ తప్పిదాలు కారణం అవుతున్నాయని తెలిపారు. రోడ్డు నియమాలు ముందస్తు జాగ్రత్తల పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ నర్సింహ గారి ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేపట్టామని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పిల్లలకు వాహనాలు ఇస్తే సరదా కాస్తా విషాదమవుతుందని గుర్తు చేశారు. వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాద బారిన పడేస్తున్నారు అన్నారు. అవగాహనతో వాహనాలను నడపాలని సూచించారు.

## అంగన్వాడి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు....

చండూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల 1, 2, 6, అంగన్వాడి కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, కేదారి, సునీత, జగదీశ్వరి లు పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లి చౌరస్తాలో అఖిలపక్ష ధర్నా

## ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27** నార్కట్పల్లి నల్గొండ చౌరస్తా వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ధర్నా నిర్వహించారు. ఇదివరకు కూడా ఈ విధంగానే అసంపూర్తిగా ఉన్న రహదారి పనుల కారణంగా అతివేగంతో వచ్చిన లారీ షాపులపైకి దూసుకెళ్లి పలువురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు, రాజకీయ నాయకులు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను పోలీసులు లేపేందుకు ప్రయత్నించడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. తోపులాట చోటుచేసుకున్నప్పటికీ పరిస్థితి అదుపులోకి వచ్చింది. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, గత రెండున్నర సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు పనులు నిలిచిపోవడంతో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రజల ప్రాణాల భద్రతపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి సొంత మండలంలోనే రహదారులు సరిగా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా స్పందించకపోవడాన్ని తప్పుబట్టారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం తరఫున ఇప్పటివరకు ఎవరూ పరామర్శించకపోవడం అన్యాయమని



నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఒక్కొక్క మృతుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నార్కట్పల్లిలో అసంపూర్తిగా ఉన్న రహదారి పనులను తక్షణమే పూర్తి చేసి, గ్రామాలకు కనెక్టివిటీ ఉన్న రోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యానికి ముగింపు పలకాలనే సంకల్పంతో అఖిలపక్షం హెచ్చరిక జారీ చేసింది. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేపీ మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, నోముల నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, ఎల్ల మహాలింగం, నడిపల్లి శ్రవణ్ కుమార్, నీలకంఠి శ్రీకాంత్, మహేందర్, వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, మాదాసు నరేష్, గోదాల వెంకట్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలి

### కట్టంగూరు సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్



**కట్టంగూర్ , ఫిబ్రవరి 27, ప్రభాతవార్త,** రాత్రి వేళల్లో ఆర్ ఎంపీ వైద్యులు అందుబాటులో ఉండాలని కట్టంగూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముక్కాముల శ్యామలశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ఎంపి వైద్యులతో గ్రామపంచాయతీ కార్యాలయం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్య సహాయం అందక ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో పాటు వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కనీసం ఒక ఆర్ఎంపీ వైద్యుడు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ రూపొందించుకోవాలని సూచించారు. అత్యవసర కాల్ వచ్చిన వెంటనే స్పందించే విధంగా ఫోన్ ద్వారా అందుబాటు లో ఉండాలని కోరారు. ఆర్ఎంపీ వైద్యులు కూడా ప్రజల అవసరాల ను దృష్టిలో ఉంచుకుని రాత్రిపూట సేవలు అందించే దుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్ఎంపీ వైద్యులు చిత్రం నర్సింహ్మ, రవి, చిట్టిపోలు మురళి, నోముల శ్రీను, బంటు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపూర్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటివారికి బోధన జరిపే స్వపరిపాలన దినోత్సవాన్ని చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఒక్కరోజు హెచ్ఎంగా, ఉపాధ్యాయులుగా, అధికారుల వేషధారణలు వేసుకొని తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన పలువురు విద్యార్థులు పాఠాలను స్పష్టంగా బోధించి అందరినీ మైమరిపించారు. అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆగ్రామ వార్డు సభ్యులు సురిగి స్వప్న లింగస్వామి గౌడ్ దంపతులు సౌజన్యంతో కొనుగోలు చేసిన బహుమతులను గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ తో కలిసి వారు అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒక్కరోజు పాలనలో విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యా యులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నా రన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులోనూ ఉన్నత స్థానాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆగ్రామానికి చెందిన వార్డు సభ్యుడు పాలెం శ్రీకాంత్ పాఠశాలకు ఎగ్జిక్యూటివ్ చైర్‌ను బహుమానంగా అందజేశారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వలిగొండ పద్మ, ఉపసర్పంచ్ ఉప్పల సైదులు, ఉపాధ్యాయులు వి. కృష్ణ, బొడిగె శివ, జి. అనసూయ, వై. సరిత, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు నరేష్, వెంకటేశం, పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో చిట్యాల మండల విద్యార్థులు ప్రతిభ

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో చిట్యాల మండలంలోని ఎలికట్టె, వనిపాకల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎలికట్టె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.హరిణి, ఎస్. కావ్య, వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలకు చెందిన పి. సంజన, ఎం. సిరి ఎంపికైనట్లు ఆపాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె. నర్సింహా, బానాల శ్రీనయా వారిలు శుక్రవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 2008 నుంచి పథకం అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హత సాధించిన విద్యార్థులకు ఏడాదికి రూ.12వేలు చొప్పున ఐదేళ్ల పాటు ఉపకార వేతనం అందుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంభూపాల్, రవి, పి. వెంకన్న, బి. రామ్మోహన్, డి. వెంకన్న, ఎ. దుర్గయ్య, పి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ముగిసిన రెండవ విడత శిక్షణ తరగతులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని రైతు వేదిక భవనంలో ఫిబ్రవరి 23న ప్రారంభమైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న వార్డు సభ్యులకు గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఎంపీఓ అనుముల కోటేష్ తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై శిక్షకుడు యూసుఫ్ సభ్యులకు వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. అనంతరం శిక్షణ పొందిన వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు జి. మనోహర్, పంచాయతీ కార్యదర్శులు ఎం. కృష్ణయ్య, లింగస్వామి, శారద, గౌతమ్, అహల్య, మల్లేష్, మోనిక, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలిక చైర్మన్‌ను కలసిన ఉపాధ్యాయులు

**చిట్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** పురపాలిక పరిధిలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నూతనంగా ఎన్నికైన పురపాలిక చైర్మన్ పందిరి గీత ను పురపాలక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బోడ సుశీల మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఎ.పద్మజ, కోణం శ్రీనివాస్, ఎ.కవిత, ఎన్.సైదులు, జి.శైలజ, జె.మంజుల, ఎం.జానకి,



ఎస్.నరళ, పి.తిరుమల పాల్గొన్నారు.

# జేఎన్‌యూలో విద్యార్థులపై దాడి హేయమైన చర్య

### వీసీ తక్షణమే రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ




**దేవరకొండ, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:** దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)లో విద్యార్థులు, అధ్యాపకులపై జరిగిన అమానుష దాడిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం దేవరకొండ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అండతోనే క్యాంపస్‌లలో మత విధ్వంసాలు, స్వైరవిహారం చేస్తున్నారని మండిపడ్డారు. ముసుగులు ధరించి విద్యార్థినుల హాస్టళ్లలోకి చొరబడి, ఇనుప రాడ్లతో దాడి చేయడం పిరికిపంద చర్య అని విమర్శించారు. ప్రశ్నించే గొంతుకలను హింసతో అణచివేయలేరని, విద్యార్థి లోకం ఈ దాడులను ఐక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యార్థి నాయకుల బహిష్కరణ ఎత్తివేయాలని అన్నారు. విద్యార్థులు తమ విద్యార్థి సంఘాన్ని ఎన్నికల తమ ప్రతినిధులను ఎన్నుకున్నారని వీసి వైఖరిని ప్రశ్నించినందుకు వారిని క్యాంపస్ నుండి బహిష్కరణ చేయడం దుర్మార్గపు చర్య అని తక్షణమే వారిపై బహిష్కరణ ఎత్తివేయాలి లేకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వీసీకి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. క్యాంపస్‌లో గంటల తరబడి హింస జరుగుతున్నా, పోలీసులు చూస్తూ ఉండిపోయారని, యూనివర్సిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ధ్వజమెత్తారు. విద్యార్థులకు కనీస రక్షణ కల్పించలేని వీసీకి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని, ఆయన వెంటనే వైదొలగాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నక్క మొక్క గణేష్, భీమట శివ, జైరాం, అరవిందు, ప్రశాంతు, సంపత్, కొండల్, మహేష్, గంగరాజు, సాయిరాం, అభిషేక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా చిన్నారి పాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి.

**నల్లగొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో అగ్రకుల అహంకారానికి బలైన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని, చిన్నారి చావుకు కారణమైన 8 మందిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో నకిరేకల్ బస్టాండ్ సెంటర్ దగ్గర ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కుల, మతపరమైన ఘటనలు చోటు చేసుకోవడం బాధాకరం. అభం శుభం తెలియని రెండు నెలల పసిపాపను హత్య చేయడం దుర్మార్గమైన చర్య. మల్లన్న జాతరకు వెళ్లిన మహిళను తక్కువ కులం అని చెప్పి దేవుని దర్శించుకోవడానికి 100 రూపాయలు ఇవ్వాలని లేకుంటే తక్కువ కులస్తులు వెళ్లకూడదని పెత్తందారులు ఉకుం జారీ చేశారు,




ఇదేమిటని ప్రశ్నించిన బాధితుల పైన కులంతో దూషించి ఆమెను అతని భర్తను తమ్ముడిని విచక్షణారహితంగా దాడి చేశారు. రెండు నెలల పసిపాపను చూసిన కొట్టొద్దని అడిగినందుకు పాపను తన్నడంతో చనిపోయింది. ఇంతటి దుర్మార్గపు అగ్రకుల అహంకారంతో వ్యవహరించిన వారిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి . దీనిపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రాజకీయాలకతీతంగా అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు దిలీప్, సుష్మ, విష్ణు, భరత్, ప్రశాంతి, షాలిని, పద్మ, నవ్య, సోనీ, విజయ, మహేశ్వరి, కావ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# హంతకులను కఠినంగా శిక్షించాలి




**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో వారం రోజుల క్రితం టికెట్ లేకుండా గుడిలో ప్రవేశించిన కారణంగా చాకలి కులస్తులయిన గణేష్ చంద్రకళ మోనికలపై అదే గ్రామ సర్పంచ్ తుకారం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి ఇంకా కొంతమంది రాయలేని భాషతో బూతులు తిడుతూ అగ్రకుల దురాహంకారంతో అతి కిరాతంగా భయంకరంగా వారిపై దాడి చేయాడమేకాక రెండు నెలల పసిబిడ్డ ప్రాణాలు తీసుకున్న హంతకులను కఠినంగా శిక్షించాలని కోరుతూ నలగొండ జిల్లా మహాత్మా గాంధీ యూనివర్సిటీ కేంద్రంగా కోవత్తుల రాలిచేసి ఆ పసి పాప ఆత్మ శాంతించాలని మోనం పాటించారు. యూనివర్సిటీ అధ్యక్షులు సాగర్ల కర్నాకర్ యాదవ్. బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు నల్ల మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారికి నివాళులర్పించారు.

# డివైడర్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** మిర్యాలగూడ పట్టణంలో సాగర్ ప్రధాన రహదారి మధ్యలో నిర్మిస్తున్న డివైడర్ల నిర్మాణ పనులను శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ ఆర్ ) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్మిస్తున్న ఈ డివైడర్లను నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. పనుల పర్యవేక్షణలో ఇంజనీరింగ్ విభాగం, సాంకేతిక నిపుణులు సలహా మేరకు చేపట్టే పనులకు క్యూరింగ్ చేయడంతో పాటు రోడ్డు పై మిగిలిన నిర్మాణ సామాగ్రి, వ్యర్థాలను వెంటనే తొలగించా లన్నారు. అధికారుల పర్యవేక్షణలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** గ్రామాలలో పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని తాజ్పూర్ గ్రామంలో సర్పంచ్ ర్యాకాల సంతోష ఆధ్వర్యంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి స్పష్టంగా కనిపించే ప్రదేశాల్లో పచ్చదనం పరిరక్షణ, పరిశుభ్రత, మహిళా సాధికారత, యువత భవిష్యత్ దిశానిర్దేశం వంటి అంశాలపై స్ఫూర్తిదాయక సందేశాలతో ఈ బోర్డులను ఏర్పాటు చేయడం శుభసూచకమని గ్రామ అభివృద్ధి ప్రభుత్వ పథకాలతో పాటు ప్రతి గ్రామస్తుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని ముందుకు సాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని, గ్రామ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సిఐ వెంకట్ రెడ్డి

**దేవరకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



చెప్పిరాని ప్రమాదంలో హెల్మెట్ ప్రాణాధారం అవుతుందని సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. సక్రమంగా ప్రయాణించి, సజీవంగా చేరుకోవాలని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, వేగ నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు వివరంగా తెలియజేశారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు నియమాలను పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, డ్రైవింగ్ లో నిర్లక్ష్యం పనికిరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సలాకమ్మ, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రాజకుమార్ రెడ్డి, రవీంద్ర భారతి స్కూల్ రామకృష్ణ, వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా.. భూసమేత తిరుమలనాథ స్వామి రథోత్సవం

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రథోత్సవం కనుల పండువగా సాగింది. అంతకు ముందు స్వామివారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో రథం వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి వైభవంగా రథోత్సవం నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య రథాన్ని దేవాలయం వైపుకు భక్తులు లాగారు. రథోత్సవం జరుగుతున్న సమయంలో తిరుమలనాథస్వామి గోవిందా.. గోవిందా నామస్మరణతో దేవస్థానం పరిసరాలన్నీ మార్మోగాయి. రథానికి భక్తులు ఎదురేగి స్వామివారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ ఒర్సు రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ మర్రి జలెందర్ రెడ్డి, నాయకులు చేకూరి గణేష్, నీలకంఠం లింగస్వామి, ఆవుల జానయ్య, నీలకంఠం నరేష్, ఆవుల రాము, మోర రామరాజు, ఏర్పుల నరసింహ, నూతి తిరుమలేష్, ఎదుళ్ల అజిత్ రెడ్డి, ఆనగంటి నరేష్, వార్డు సభ్యులు, దేవస్థానం డైరెక్టర్లు, గ్రామస్తులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా మారిన బస్సు షెల్టర్

**మోత్కూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో రవాణా సౌకర్యాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీప గ్రామాలు, పట్టణాలకు వెళ్లాలంటే బస్సు కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాక, వేచి చూసిన బస్సు ఆగుతుందన్న హామీ కూడా లేకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం గతంలో బస్సు షెల్టర్ నిర్మించినప్పటికీ, బస్సులు ఆగకపోవడంతో అది పూర్తిగా నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఆ షెల్టర్ ఖాళీగా ఉండి ఇతర అవసరాలకు ఉపయోగపడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బస్సులే ఆగని పరిస్థితిలో బస్సు షెల్టర్ నిర్మాణం ఎందుకు? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అవసరాల కోసం బయటకు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేకుండా పోయిందని వారు చెబుతున్నారు. ప్రైవేట్ వాహనాలు



అధిక ఛార్జీలు వసూలు చేయడంతో ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని వాపోతున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని గ్రామస్తులు తెలిపారు. మున్సిపాలిటీలో భాగమైన గ్రామానికి కనీస రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొండగడప గ్రామంలోని బస్సు షెల్టర్‌ను పునరుద్ధరించి, ఆర్టీసీ బస్సులు క్రమం తప్పకుండా ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన చైర్‌పర్సన్

**మోత్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త;**

పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మోత్కూరు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆమె మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలిసి పర్యటించారు. వార్డుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, పలు అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డులలోని మురుగు కాలువలను నిరంతరం శుభ్రపరచాలని సూచించారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోతే వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. వీధి దీపాల సమస్యలను నిరక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలన్నారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా ప్రతి వార్డులో క్రమం తప్పకుండా మందు పిచికారీ



చేయాలని, వ్యాధులు వ్యాపించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజక కులానికి చెందిన కూతురిని ప్రాణాలు తీసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి

**ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 27 ప్రభాత వార్త.**

నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామం మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన రెండు నెలల కూతురుని బలిగొన్న అగ్రకులాలు వ్యక్తులపై చర్య తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ బుధవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు మండలంలో పల్లెపాడు గ్రామంలోయువకులు చౌరస్తా దగ్గర గజ్జెలి మహేష్ మాట్లాడుతూబీసీ దళిత బలహీనవర్గాల పైన విపరీతంగా దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని వీటికి కారణం ప్రభుత్వం అని ఆయన దేవ చేశారు పసిపాపను బలిగొన్న దుర్మార్గులపై కఠిన చర్యలు చేపట్టే విధంగా పోలీస్



శాఖ కు ప్రభుత్వం ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ చైర్మన్ కొత్తపెల్లి గోవర్ధన్ మాజీ వార్డ్ మెంబర్ గజ్వేల్ పరశురాములు పోకల ఉపేందర్ చెన్నూరు రాజు, బోడ పట్ల సురేందర్ రెడ్డి గజ్జలు యాదగిరి సుంకరి నవీన్ కాలే సురేష్ సాయి పల్లవిశెట్టి తేజ కుమారు కిష్టయ్య ఆకుల సత్తయ్య పరమేశం మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## అన్నిదానాల కన్నా రక్తదానం మిన్న

**రామన్నపేట , ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



అన్ని దానాల కెల్ల రక్తదానం మి!!న్నఅని లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ గాలయ్య , కార్యదర్శి పనకంటి భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి గ్రామంలో యశోద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ రామన్నపేట సభ్యుల సహకారంతో 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తదానంవల్లే ప్రాణాలు కాపాడవచ్చునని, ఆరోగ్య వంతులైన వారు ఏడాదికి నాలుగు సార్లు రక్తం ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 15 మంది బ్లడ్ డొనేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు సిద్ధప్ప, సంజీవరెడ్డి, యపాల కృష్ణారెడ్డి, అనువర్ణాదేవి, గుత్తా నర్సిరెడ్డి, సురేందర్, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి చక్రసాన్నం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త**

:మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 23వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు బొల్ల సత్తయ్య కలమ్మ, గూడూరు అశోక్ రెడ్డి పద్మ, కందాడి భూపాల్ రెడ్డి స్వరూప దాతల సహకారంతో నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహారం, శ్రీ వెంకటేశ్వర స్వామికి అంగరంగ వైభోగంగా చక్రస్నానం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కోటపుష్పలత మల్లారెడ్డి, గట్టు పాండురంగారెడ్డి ,పడమటి మహిపాల్ రెడ్డి, కోట అజిత్ రెడ్డి ,నూకల లింగస్వామి యాదవ్ ,రంగం మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి ,కట్కూరి శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల చారి ,కోట మధు మోహన్ రెడ్డి, కోట రంగారెడ్డి, మంచాల నవీన్, మేకల తిరుమలేష్ యాదవ్,సిరిపంగి రాములు, పట్నం పారిజాత ,కర్నాటి భార్గవి, దారెడ్డి ఐశ్వర్య, చుక్క మంజుల, ఆవుల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**మోత్కూర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త;**



యాదాద్రి భువనగిరి జిల్లా మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ పి. జ్యోతి, మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ పి. విజయలక్ష్మి, డివో కవిత, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు స్థానిక డిప్యూటీ తహశీల్దార్ ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన మోత్కూరు విద్యార్థిని

**మోత్కూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త;**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోత్కూరుకు చెందిన విద్యార్థిని తాటి శ్రీనిధి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ కు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రీనిధి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ ప్రతిభా పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉపకార వేతనానికి అర్హత పొందారు. ఈ పథకం ద్వారా ఆమె తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తి చేసే వరకు మొత్తం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం రూ. 12,000 ఉపకార వేతనాన్ని అందుకోనున్నారు. విద్యార్థిని సాధించిన ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి ఈ ఘనత సాధించిన శ్రీనిధిని వారు ప్రత్యేకంగా అభినందించారు.

## పేదవాడి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:**

పేదవాడి కల నేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ అన్నారు, మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొనగా అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద మధ్యతరగతి కుటుంబాలకు తగిన న్యాయం జరిగిందని పేదలకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనేక సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి, పవిరాల మహేందర్, దొడ్డి సుధాకర్, బర్మావత్ శ్రీకాంత్, బద్దం నరసింహ, గుగులోతు మైపాల్, బద్దం రాజేశ్వర్, కేతావత్ వీరయ్య, భీమగోని రాజారాం, గుగులోత్ శ్రీహరి, ఇంజాపురం జ్యోతి, తంతరపల్లి అలివేల, మొగిలిపాక అనిల్, దిరావత్ పరమేష్, ఎర్ర మహేందర్, పానుగంటి రమేష్, బండారపు రాజు, తాడూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# దాతల సహకారం అభినందనీయం టెన్త్ పరీక్షా సామాగ్రి పంపిణీ

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మార్చి 14 నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా గ్రామ యువకుడు నారా బత్తుల ఉదయ్ తండ్రి జనార్ధనచారి జ్ఞాపకార్థం మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. ప్రధానమంత్రి పోషణ్ అభియాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్నిఅందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన తిథి భోజనం కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ తిథి భోజనాన్ని నారాబత్తుల ఉదయ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ దాతల సహకారాన్ని వినియోగించుకొని విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులకు సహకరించిన ఉదయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టిబాబు నాయక్, తక్కెళ్ళపాడు మాజీ సర్పంచ్ చౌగానీ బిక్షం గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్, ఎడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,టి శ్రీనివాసరెడ్డి, ధీరావత్ జల్ రామ్, యన్. చంద్రకళ, రేణుక,గ్రామ యువకులు లక్ష్మయ్య, క్రాంతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రయాణం నాటకాన్ని విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మార్చి 3న మిర్యాలగూడలోని కళాభారతిలో సాయంత్రం 6 గంటలకు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే బుద్ధునితో నా ప్రయాణం నాటక ప్రదర్శనను పురస్కరించుకొని శుక్రవారం మిర్యాలగూడలోని క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికవేత్త డాక్టర్ రాజు ఆధ్వర్యంలో మార్చి 3న సాయంత్రం 6 గంటలకు ఈ నాటక ప్రదర్శించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని నాటకాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్,దిలావర్పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, జాతీయ నాయకులు ముల్లగిరి కాంతయ్య, మాల మహానాడు జిల్లా



అధ్యక్షులు బొప్పని నగేష్, చిలుకూరి అభినవ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పగిడి జీడయ్య యాదవ్, ప్రకాష్ నగర్ 9వ వార్డు కౌన్సిలర్ అవుట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రత్యేక శిక్షణా తరగతులు

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 27ప్రభాత వార్త**



ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు,2018 నూతన పంచాయతీ రాజ్,చట్టం పై అవగాహనా, గ్రామీణభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా, పేదరిక నిర్మూలనకు, మహిళల అభివృద్ధకి, సుస్థిర గ్రామీణ అభివృద్ధి కొరకు, సభ్యులకు సమస్యలపై, చట్టం పై అవగాహన కలిగివుండాలని శిక్షణా తరగతులను,రెండవ విడతలో భాగంగా దిగ్విజయంగా శిక్షణను పూర్తిచేసుకున్న,పూసల పాడు,అభంగా పురం, ధర్మా పురం, కేశవ పురం, గజలా పురం, గారకుంట పాలెం, గోపాల పురం, కన్నెకల్, మాచన పల్లి, దాచారం, కొత్తగూడెం,మాడుగులపల్లి గ్రామాల వార్డు సభ్యులు శిక్షణ పూర్తి కాగా,వారికి స్థానిక ఎంపిడిఓ వంశీదర్ చేతుల మీదుగా పార్టీసిపేషన్ పత్రాలను అందచేశారు. కార్యక్రమం లో,ఎంపిఓ సంగీత,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులున్నారు

## యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**




విద్యార్థులు యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మిర్యా లగూడ పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలతో పాటు సామాజిక కుటుంబ చట్ట పరంగా ఎదురయ్యే ఇబ్బందులను వారికి వివరించారు. డ్రగ్స్ బారిన పడితే యువత భవిష్యత్ అంధకారం అవుతుందని, వాటి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గుర్తించి యువత విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. అదేవిదంగా తమ కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు స్థానికులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ, ఎక్సైజ్ సిబ్బంది నాగయ్య, శ్రీనివాస్ రెడ్డి, బండారు నరేష్ కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు అర్ణమెంట్ల చోరీ కేసులో నిందితురాలి గుర్తింపు

**.. 24 గంటల్లో బంగారం రికవరీ చేయడం పట్ల ఎస్పీ, డిఎస్పి అభినందనలు**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



బంగారు అర్ణమెంట్లు కలిగిన పర్సు చోరీ చేసిన నిందితురాలిని శుక్రవారం విజయపురి పోలీసులు గుర్తించారు. శుక్రవారం మిర్యాలగూడ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం....ఈ నెల 23న కొమ్ము రాహేల్ కుమారి అనే మహిళ తన బంగారు నగలను నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ గల ఎస్ బీ ఐ బ్యాంక్ లాకర్లో భద్రపర్చేందుకు వెళ్ళింది. దప్పిక వేయడంతో బంగారు వస్తువులు ఉన్న బ్యాగ్ ను కుర్చీదగ్గరే ఉంచి మంచినీరు త్రాగడానికి వెళ్ళింది. మంచినీళ్లు తాగి వచ్చేసరికి గోల్డ్ ఆర్నమెంట్స్ పెట్టిన కవర్ కనిపించలేదు. దీంతో విజయపురి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ముత్తయ్యయాదవ్ కేసు నమోదు చేసి బ్యాంక్ సీసీ కెమెరాలు పరిశీలించి బంగారు ఆభరణాలు ఉన్న కవర్ని పైలాన్ కాలనీకి చెందిన మహిళ దొంగిలించినట్లు గుర్తించారు. 24 గంటలల్లో కేసు చేధించి 9 తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు. కేసు చేధ్నిచడం పట్ల నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజులు సీఐ శ్రీను నాయక్ , ఎస్సై ముత్తయ్య యాదవ్ లను ప్రత్యేకంగా అభినందించారు

## భూమి రిజిస్ట్రేషన్ సేవలు విస్తృత పరుస్తాం

**త్రిపురారం, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త:.**

రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు భూమి రిజిస్ట్రేషన్ సేవలను విస్తృత పరుస్తామని తహశీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని 97 ఏళ్ల వయవృద్ధురాలు అయినా నెక్కంటి నాగభూషణమ్మ కార్యాలయానికి రాలేని పరిస్థితుల్లో రైతు ఇంటికే వెళ్లిన తాను ఐదు గుంటల భూమిని నగిరి చినమలయ్యకు ఆమె ఇంట్లోనే రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు లక్ష్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు నిర్దిష్టమైన పారదర్శకమైన రెవెన్యూ సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుండెబోయిన సైదులు యాదవ్, ఆపరేటర్ అనిల్ తదితరులున్నారు.




## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 27ప్రభాతవార్త**

పదవతరగతి విద్యార్థులకు మార్చి 14 నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనుండగా మండలంలోని పనులపాడు జిల్లా ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు,చక్కగా, అత్యంత శ్రద్దగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, జిల్లా ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నంద్యాల లక్ష్మా రెడ్డి విద్యార్థులకు సూచించారు.ఈ పాఠశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయికీ ఎదిగారాని,ఈ 202526 విద్యా సంవత్సరానికి చెందిన మీరు కూడా,పది లో, చక్కటి ప్రతిభ కనబరిచి విద్య నేర్పిన ఉపాధ్యాయు లకు,తల్లి దండ్రులకు మంచి పేరు తెచ్చేలా పరీక్షలకు సన్నద్ధం కావాలని కోరారు.

## డిజిటల్ మోసాలపై అవగాహన కార్యక్రమం



**మాడుగులపల్లి, ఫిబ్రవరి 27ప్రభాత వార్త**

స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఫైనాన్సియల్ లీటరసి, దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బ్యాంక్ ఖాతాదారులకు, డిజిటల్ మోసాలపై, ఆర్థిక లావాదేవీలపై, ఇన్సూరెన్స్, ఆర్థిక భద్రత, ఒన్ టైమ్ పాస్ వర్డ్, సీక్రెట్ పిన్ నంబర్ ల వంటి ఉపయోగాలపై, నల్లగొండ సీఎఫ్ఎల్ ఉయ్యాల శివ మండల కేంద్రం లో,ఖాతధారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మండల ప్రజలు, బ్యాంక్ ఖాతా దారులు తదితరులున్నారు.

## డిజిటల్ మోసాలపై అవగాహన కార్యక్రమం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 27ప్రభాత వార్త**



స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఫైనాన్సియల్ లీటరసి, దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, బ్యాంక్ ఖాతాదారులకు, డిజిటల్ మోసాలపై, ఆర్థిక లావాదేవీలపై, ఇన్సూరెన్స్, ఆర్థిక భద్రత, ఒన్ టైమ్ పాస్ వర్డ్, సీక్రెట్ పిన్ నంబర్ ల వంటి ఉపయోగాలపై, నల్లగొండ సీఎఫ్ఎల్ ఉయ్యాల శివ మండల కేంద్రం లో,ఖాతధారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో మండల ప్రజలు, బ్యాంక్ ఖాతా దారులు తదితరులున్నారు.




# విద్యార్థుల ఆత్మ రక్షణకు కరాటే

**.తుంగతుర్తి . ఫిబ్రవరి 27. ప్రభాతవార్త**

విద్యార్థుల ఆత్మరక్షణకు ,శరీర దారుఢ్యానికి మానసిక ప్రశాంతకు కరాటే దోహదపడుతుందని, సుమన్ ఫోటో ఖాన్ కరాటే ఫౌండేషన్ మాస్టర్ సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కరాటే శిక్షణ పొంది, పూర్తిస్థాయిలో ఉత్తీర్ణులైన వారికి సుమన్ ఫోటోకాన్ కరాటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం , బెల్టులు అందజేశారు. అనంతరం కీర్తిశేషులు ఒరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు గిఫ్టు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మండల కేంద్రంలోని మారుమూల గ్రామాల్లోని పాఠశాలలో సైతం కరాటే మాస్టర్ బొంకూరి అరుణ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి తన దైనందిక జీవితంలో, విద్యతోపాటు కరాటే తప్పనిసరి



అని అన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణ ఇస్తున్న మాస్టారును అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్బు అధ్యక్షులు పాలవరపు సంతోష్, లైన్స్ క్లబ్ సభ్యులు ఒరుగంటి శ్రీనివాస్, అభిలాష్ ,సంజీవ, గిరి టైలర్ ఉపేందర్ .వెంకన్న, బొంకూరి మధు, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మినీ గురుకుల పాఠశాలలో ఘనంగా అన్యువల్ డే వేడుకలు

**.చివ్వేంల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:**

ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల ఎస్టీ బాలికల పాఠశాలలో అన్యువల్ డే, సెల్ఫ్ టీచింగ్ డే కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రారంభించారు. గతంలో స్ప్రెడ్ ఇంటర్నేషనల్ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థులు కోతుల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గుర్తించి, తన సొంత నిధులతో రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన మంకీ ప్రొటెక్షన్ గ్రిల్స్ మరియు వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు.అదేవిధంగా విద్యార్థులకు పరిశుభ్రమైన వంట సదుపాయాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్, తమ సొంత నిధుల నుండి రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన కిచెన్, స్టోర్ రూమ్ భవనాన్ని పటేల్ రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, గురుకుల పాఠశాలలు గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, జ్యోతి కర్ణాకర్, పిల్లల రమేష్ నాయుడు, ధారావత్ రవి నాయక్,సాగర్ నాయక్, ఈదయ్య,యాల్కా నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూర్బా పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

**తిరుమలగిరి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ ఉషారాణి పెళ్లిరోజు సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో టెన్త్ క్లాస్ పిల్లలకు ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అవుతున్న సందర్భంగా వారికి ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు 40 మంది పిల్లలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత రామచంద్రన్ గౌడ్ సహకారంతో అందించారు ఈ సందర్భంగా రామచంద్రన్ గౌడ్ మాట్లాడుతూ మీరందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మురళీధర్ డాక్టర్ రమేష్ కార్యదర్శి ట్రెజరర్ సుందర్ మాజీ అధ్యక్షుడు మందడి పద్మా రెడ్డి లైన్ అయిత శ్రీనివాస్ లైన్ గిరి గౌడ్ లయన్ గణేష్ లయన్ బుక్క శ్రీనివాస్ లైన్ నాగాచారి మరియు పాఠశాల యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణ స్థలదాతకు ఘన సన్మానం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కో సం 4 గుంటల స్థలాన్ని విరాళంగా అందించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మోర ఆనందాన్ని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. నూతన భవన ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆమెకు శాలువా, పూలమాలలతో సత్కారం అందించారు. గ్రామాభివృద్ధికి స్థలదాత చేసిన విరాళం ప్రశంసనీయమని సర్పంచ్ వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవిందర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు అనిరెడ్డి



చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మి ్రకాంతరెడ్డి, వార్డు సభ్యులు మాగి మీనాక్షి , మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, నాయకులు వాక సుధాకర్, సైదులు, రమావత్ సైదులు, తవిటి నరేష్, మేడిపల్లి చంటి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులను ప్రారంభించాలని మంత్రికి వినతి

**నూతనకల్.. ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

. మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామం నుండి తొమ్మిది కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన రోడ్డు పనులను పున ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో మినిస్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి



ధనసరి అనసూయ (సీతక్క) కు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ వినతి పత్రం అందజేసినట్లు తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా రోడ్డు పనులను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు

# ఇంటర్ పరీక్షలకు 369 మంది విద్యార్థులు గైర్హాజర్

**సూర్యాపేట, ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త) :**

సూర్యాపేట జిల్లా లో మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష శుక్రవారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పరీక్షకు సెట్‌సి ప్రశ్నాపత్రం వినియోగించినట్లు అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జనరల్ విభాగంలో 6,775 మంది, వొకేషనల్ విభాగంలో 1,647 మంది విద్యార్థులు కలిపి మొత్తం 8,422 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఇందులో జనరల్ విభాగంలో 199 మంది, వొకేషనల్ విభాగంలో 170 మంది గైర్హాజరుకాగా, మొత్తం 369 మంది విద్యార్థులు పరీక్షకు అప్సెంట్ అయ్యారు. పరీక్షకు జనరల్ విభాగంలో 6,576 మంది, వొకేషనల్ విభాగంలో 1,477 మంది విద్యార్థులు హాజరై మొత్తం 8,053 మంది పరీక్ష రాశారు. హాజరు శాతం 95.61 శాతంగా నమోదైంది.పరీక్ష ప్రారంభంలో



ఎలాంటి ఆలస్యం జరగలేదని, ఖాళీ ఓఎంఆర్ షీట్లు వినియోగించాల్సిన పరిస్థితి తలెత్తలేదని అధికారులు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాల కొరత కూడా ఎక్కడా లేదని తెలిపారు.మాల్ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని వెల్లడించారు.తదుపరి రోజు పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్, డీఈసీ అండ్ డీఐఈఓ వి. భాను నాయక్ తెలిపారు.

# గ్యాస్ సబ్సిడీ కోసం వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కెవైసీ చేయాలి

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 27 (ప్రభాత వార్త):**

మండల పరిధిలోని అన్ని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు సబ్సిడీ పొందేందుకు తప్పనిసరిగా ఈ-కెవైసీ పూర్తి చేయాలని హరికృష్ణ ఇండియన్ గ్యాస్ గ్రామీణ విథరక్ నిర్వాహకులు ప్రకటించారు. ఇండియన్ గ్యాస్ మొబైల్ యాప్ ద్వారా బయోమెట్రిక్ ఆధార్ ధ్రువీకరణతో ఈ-కెవైసీ చేయవచ్చని, అలాగే అర్వపల్లి ఇండియన్ గ్యాస్ కార్యాలయంలోనూ ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు.గ్రామాల్లో సిలిండర్ డెలివరీ చేసే బాయ్ వద్ద ఉన్న మొబైల్ యాప్ ద్వారా కూడా వినియోగదారులు ఈ-కెవైసీ పూర్తిచేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒకసారి ఈ-కెవైసీ తప్పనిసరిగా చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 9 సిలిండర్లపై మాత్రమే సబ్సిడీ అందజేస్తుందని, మార్చి 31లోపు ఈ-కెవైసీ పూర్తి చేసినవారికే సబ్సిడీ జమ అవుతుందని తెలిపారు.నిర్వాహకులు వినియోగదారులకు సూచిస్తూ ఇంకా ఈ-కెవైసీ చేయని వారు వెంటనే పూర్తి చేసి సబ్సిడీ కోల్పోకుండా జాగ్రత్తపడాలి అని విజ్ఞప్తి చేశారు.

# ఆన్లైన్లోనే దరఖాస్తు స్వీకరణ

**నూతనకల్... ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.**

. సూర్యాపేట జిల్లా ఎస్పీ సూచన మేరకు నూతనకల్ ఎస్సై తక్షణ చర్యలు చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోనిబక్క హేమలతండ గ్రామానికి చెందినపాతు లోతు శాంత భర్త సామ్య ఫోన్ ద్వారా తనపై దాడి జరిగిందని



పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై నాగరాజు సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఫిర్యాదుదారుల నుండి లిఖిత పూర్వక దరఖాస్తు స్వీకరించారు.అక్కడికక్కడే ఆన్‌సైట్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఫిర్యాదుదారులకు ఎఫ్ఐఆర్ కాపీ అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎవరైనా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మోతె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త..**

మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామ ఉప సర్పంచ్ అర్వపల్లి గణేష్ - రేవతి దంపతుల కుమార్తె దక్షి త అన్నప్రాశన కార్యక్ర మం శుక్రవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే



ఉత్తమ్ పద్మావతి హాజరై చిన్నారిని దీవించి, దంపతులను ఆశీర్వదించారు. చిన్నారి ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఎదగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుడిపూడి వెంకటేశ్వరరావు, కారం శెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పనులు చెల్లించండి... మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

### మున్సిపల్ కమిషనర్ నాగరాజు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న వారు ఇంటి, నల్లా, వ్యాపార పన్నులను మార్చి నెల చివరిలోపు చెల్లించి నేరేడుచర్ల పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ చెన్నబోయిన నాగరాజు కోరారు, శుక్రవారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ 2025 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను వసూళ్లు చేయడానికి వచ్చే సిబ్బందికి సహకరించాలని, పూర్తిస్థాయి పన్నులు చెల్లించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న సరస్వతి శిశుమందిర్ స్కూల్ కు సబంధించిన రూ.68,004 ఇంటి పన్నులు చెల్లించినట్లు తెలిపారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న ప్రతి గృహ, వ్యాపార యజమానులు చెల్లించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## మార్చి 9న కార్మిక, రైతు వర్గాల ఆందోళన ఉధృతం చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**




దేశవ్యాప్తంగా రైతు కార్మిక హక్కుల కోసం మార్చి9 నుంచి కార్మిక వర్గాలు ఆందోళన ఉధృతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ అన్నారు. శుక్రవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇండియా అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దని, నూతన విద్యుత్ బిల్లు తిరస్కారం, నాలుగు కార్మిక కోడ్ ల రద్దు, ఉపాధి హామీ చట్టం మార్పును, రుణమాఫీ ఇతర సమస్యలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక కర్షక వర్గాలను కోరారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్రపతికి పోస్టు కార్డుల ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్రం గోధుమ వరి పై ఇస్తున్న బోనస్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన సిపిఐ కౌన్సిలర్ చిరగానికి సైదులు ఈ సందర్భంగా శాలువాతో ఆమె సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, నాయకులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## లీగల్ ఎయిడ్ కౌన్సిల్ క్లినిక్ ప్రారంభం

**హుజూర్ నగర్ టౌన్ ఫిబ్రవరి 27, ప్రభాత వార్త**



హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన లీగల్ ఎయి డ్ కౌన్సిల్ క్లినిక్ ను శుక్రవారం జిల్లా జడ్జి పి లక్ష్మీ శారద ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు సూపరిండెంట్ విజ యభాస్కర్ రెడ్డి, సైదా నాయక్, లీగల్ సెల్ సర్వీ స్ అనిత, కోర్టు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## రంజాన్ ఉపవాస దీక్షలతో ప్రేమ, క్షమాగుణం పెరుగుతుంది

### ఎస్సై బండి మోహన్ బాబు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేస్తున్న ఉపవాస దీక్షలతో ప్రేమ క్షమాగుణం తోపాటు భక్తి భావం పెంపొందుతుందని ఎస్సై బండి మోహన్ బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఉస్మానియా మస్జిద్ వక్ఫ్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భం గా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఫ్రూట్స్, తేనేటి ఇఫ్తార్ విందు ఆయన అందించి మాట్లాడుతూ మతసామ రస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు పనిచేస్తూ హిందూ ముస్లిం సోదరుల మ ధ్య ఐకమత్యం పెంపుతుంద న్నారు.శాంతిభద్రతలకు విఘా తం కలగకుండా ప్రతి ఒక్కరు చూడాలని తమ మత సాంప్ర దాయాలను పాటిస్తూ ఇతర మతాలను గౌరవించిన ప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుం దని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఎస్సై ని ముస్లిం సాంప్రదాయం రీతి లో రుమా ల్ ,టోపీలతో ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉస్మానియా మస్జిద్ కమిటీ వక్ఫ్ మాజీ అధ్యక్షులు షేక్ మన్సూ ర్ అలీ షేక్ బాజీ ఉల్లా, మా జీ కార్యదర్శి సయ్యద్ రఫీ, ఎండి అజీజ్ పాషా షేక్ సైదా, ఎండి షఫీ, షేక్ మజీద్, షేక్ జానీ పాషా నయీమ్, షేక్ అలీ,ఎండి బాబా కానిస్టేబుళ్లు మహమ్మద్ అలీమ్ షేక్ జహీర్ ఉపవాస దీక్షలలో ఉన్న ముస్లిం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27**



నార్కట్పల్లి పట్టణానికి చెందిన చిట్యాల రవిచంద్ర నూతన గృహప్రవేశ కార్యక్రమం శుభకర వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రవిచంద్ర ను అభినందిస్తూ, కొత్త ఇంటిలో ఆయురారోగ్యాలతో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, ముద్దం నరసింహ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులకు సత్కారం నిర్వహించారు.

## కాంగ్రెస్ సర్పంచులకే ప్రాధాన్యం

**గుండాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

గుండాల మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాజకీయ వివక్ష అడ్డుపడుతోందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు మండల పరిపాలనాధికారి (ఎంపీడీవో) చండీరాం కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఆలేరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచుల గ్రామాలకు మాత్రమే నిధులు కేటాయింపులు జరిపి, బిఆర్ఎస్ సర్పంచుల గ్రామాలను విస్మరించారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలు గ్రామపంచాయతీలు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామాలకు మాత్రమే ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నిధులుకేటాయిస్తున్నారని సర్పంచులు ఆరోపించారు. ఈ విధానం గ్రామాల మధ్య అసమానతలకు దారితీస్తోందని, ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసిలు మందడిరామకృష్ణారెడ్డి, గడ్డమీది పాండరీ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కేటాయించడం అధికారుల, ప్రజాప్రతినిధుల బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను రాజకీయాల ఆధారంగా పంపిణీ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటూ వివక్ష చూపుతున్న ఎమ్మెల్యే వైఖరిని ఖండిస్తున్నామని, ఈ విధానం కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపరమైన మార్గాలను కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.గ్రామాల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించడంతో పాటు తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో చండీరాం కు వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుద్దాల సర్పంచ్ గడ్డమీది మహోదయ, బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఆలకుంట్ల సుధాకర్, పాచిల్లసర్పంచ్ మహేష్, వెల్మజాల సర్పంచ్ కవిత, తుర్కలశాపురం సర్పంచ్ కునగళ్ల లిల్లీగణేష్, వంగాల సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ నరసింహ, పెద్ద పడిశాల సర్పంచ్ రణమల్ల అనిత శ్రీనివాస్ రెడ్డి ,నాయకులు జక్కుల యాదయ్య ,కాసంనగేష్, గోపాల్ దాస్, వెంకటయ్య, వట్టి పెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుల అరెస్ట్ హత్యాయత్నం కేసు నమోదు

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో రెండు రోజుల క్రితం కత్తితో దాడి చేసి వదినను గొంతు కోసిన బొంత అశోక్ మరియుమరో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. రెండు రోజుల క్రితం వదినను కత్తితో గొంతు కోసి తప్పించుకొని తిరుగుతున్న బొంత అశోక్ మరియుతి 2 సూర నరేష్ గ్రామం తొండ తిరుమలగిరి తి3 ఒర్సు నరసింహ గ్రామం చిన్నపడిశాల తి4 ఒర్సు కృష్ణ గ్రామం చిన్నపడిశాల షిఫ్ట్ కారులో తప్పించుకొని పారిపోతుండగా పట్టుకొని హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనపరచుకొని హత్యాయత్న కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దవూర ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మండలంలోని 28 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఐదు రోజుల చొప్పున రెండు బ్యాచిలు చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి బ్యాచ్ మార్చి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. మొదటి బ్యాచ్ కి సంబంధించిన గ్రామపంచాయతీలు తుంగతుర్తి, జయరాం తండా, కోమటికుంట తండా, పర్వేదుల, పోతునూరు, కొత్తలూరు,పులిచెర్ల, సిరిసనగండ్ల, సంగారం, ఉట్లపల్లి, వెలమగూడెం, నీమా నాయక్ తండ, పాల్తీ తండా నాయనవానికుంట తండా వార్డు సభ్యులకు ఉంటుందని తెలిపారు. రెండో బ్యాచ్ మార్చి 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉంటుందన్నారు. గ్రామపంచాయతీల వారిగా బసిరెడ్డిపల్లి, బట్టుగూడెం, చలకుర్తి, చింతపల్లి, గర్నె కుంట, పొట్టి వాని తండా, కుంకుడు చెట్టు తండా, లింగంపల్లి, తెప్పలమడుగు, పెద్దగూడెం, పెద్దవూ ర, పిన్నవూర, పుల్యా తండా, గేమియా నాయక్ తండా వార్డు సభ్యులకు 5 రోజుల పాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులందరూ హాజరుకావాలని కోరారు

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అరుదైన పురస్కారం.

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త:.**

మండలంలోని తుంగపాడు ఆదర్శ పాఠశాల చెందిన నలుగురు విద్యార్థులకు గురువారం ప్రకటించిన నేషనల్ మీన్స్ కం మెరిట్( ఎన్ఎంఎంఎస్) స్కాలర్ షి ప్ ఫలితాలలో నలుగురు విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ రంజిత తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ మెరిట్ స్కాలర్షిప్ లో పాఠశాలకు చెందిన ఎండి రు హమా, ఎండి ఖాదర్ రిజ్వాన్, ఏం. నందిని, రూపావత్ మున్నా అవార్డులకు ఎంపిక కా వడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయ బృందంతో కలిసి స్కాలర్షిప్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# మహా వైభవంగా మహా పూర్ణాహుతి శ్రీ చక్రస్నానం

**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త ):**







యాదగిరిగుట్ట శ్రీ నరసింహ స్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లకు మహా పూర్ణాహుతి శ్రీ చక్ర స్నానాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గత పది రోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా హవన గుండంలో సకల దేవతలకు సుదర్శనం, నారసింహం, విష్ణు, గరుడ, గంధర్వ, యక్ష, రామాయణ,మహాభారత, భాగవత, ఉపనిషత్తుల, వివిధ దేవతల మూల మంత్రాల తో హవనం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మహా పూర్ణా హుతి కార్యక్రమం కోసం హోమ గుండాన్ని పసుపు కుంకుమలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు రుత్వికులు చదివే వేదమంత్రాలతో పూర్ణాహుతి సామాగ్రికి ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం మహాపూర్ణా హుతిని నిర్వహించారు. ..ఆనందోత్సా హాల మధ్య శ్రీ చక్రస్నానం కళ్యాణం పూర్తి చేసుకున్న నవ దంపతులైన లక్ష్మీ నరసింహ స్వామి వార్లకు ఆలయ అర్చకులు మంగళస్థానాలను ఆచరింపజేశారు ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరించి వివిధ పుష్పమాలికలతో శోభాయమానంగా తయారు చేసి విష్ణు పుష్కరణ వద్దకు మంగళ వాయిద్యాలతో భాజా భజంత్రీలతో యువకులు చేసే నృత్యాలతో డ్యాన్సు లతో కేరింతలతో స్వామివారి యొక్క ఊరేగింపు తీసుకొని వచ్చి విష్ణు పుష్కరణ వద్ద విశ్వక్సేన పూజ నివాహవాచనం నిర్వహించిన అనంతరం శ్రీ చక్ర పెరుమాళ్లను ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచా ర్యులు తన తలపై ఉంచుకొని విష్ణుపుష్కరిణి లో గంగపూజను నిర్వహించారు. అనంతరం ద్విచక్ర పెరమాలతో ఆలయ అర్చకులు అధికారులు స్థానిక యువకులు మహిళలు వృద్ధులు అందరు శ్రీ చక్ర స్నానాన్ని విష్ణు పుష్కరణలో మహా వైభవంగా స్థానమాచరించారు అంతకుముందు విష్ణు పుష్కరిణి స్వామివారి తిరుణామాలు శంఖ చక్రాలతో అందంగా తీర్చిదిద్దారు. ఘనంగా దేవతా ఉద్వాసన శ్రీ పుష్పయాగం లోక సంరక్షణ అర్థం, జగత్ రక్షణార్థం స్వామి అమ్మవార్ల ఉత్స వాలు ఘనంగా జరగడం కోసం ముక్కోటి దేవతల, అష్ట దిగ్గజాలు నవగ్రహ దేవతలు, గరుడ, యక్ష, కిన్నెర, కింపు రుష మొదలైన ను ఈ ఉత్స వాలకు ఆహ్వా నించి అనం తరం తిరిగి వారి వారి స్వస్థలాలకు పంపడమే దేవత ఉధ్వాసన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో 12 కలశా లను ఏర్పాటు చేసి వాటిలో సకల దేవతలను ఆవాహన చేసిన తిరిగి వాటికి ఉద్వాసన పూజను నిర్వహిం చారు. శ్రీ పుష్పయాగంలో స్వామి అమ్మవార్లకు సుమారు 108 రకాల పుష్పాలతో స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలను నిర్వహి స్తారు. అనంతరం 12 రకాల తాళాలు 12 రకాల రాగాలతో స్వామి అమ్మవాలను అలరించి ఆనందింపజేసి సంతోషంగా ఉంచ డమే శ్రీ పుష్ప యాగం ప్రధాన ఉద్దేశం అని ఆలయ అర్చకులు పండితులు పేర్కొన్నారు.. ముగిసినసాంస్క ృతిక కార్యక్రమాలు గత వారం రోజులుగా స్వామి అమ్మవార్ల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులను ఎంతో ఆకట్టుకొని అలరించిన సంగీత సాంస్క ృతిక కార్యక్రమాలు శుక్రవారంతో ముగిసాయి. బ్రహ్మోత్స వాలకు వచ్చిన భక్తులకు ఆనందాన్ని ఉల్లాసాన్ని పంచిన సాంస్క ృతిక కార్యక్రమాలు నాటి కలు నాటకాలు భాగవతాలు, నాట్యాలు, నృత్య ప్రదర్శనలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించిన కళాకారులను దేవస్థానం అధికా రులు ఘనంగా సత్కరించి పంపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్,దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ హను మంతరావు,డీఈఓ దౌర్బాల భాస్కర్ శర్మ, ఆలయ ప్రధానార్చ కులు కాండూరి వెంకటాచార్యులు సురేంద్ర చార్యులు శ్రీధరాచార్యులు శ్రీనాథచార్యులు మాధవాచార్యులు ఆలయ అర్చకులు అధికారులు ఏఈఓ రఘు, సీతా రామాచా ర్యులు నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సర్పంచ్‌లకు అధికార పార్టీ నిధులు మంజూరు చేయడం లేదు

**గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు...**

**వివక్ష చూపుతున్నారని విమర్శ.**

**సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి**

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 27**

యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంగ్రామ పంచాయతీల అభివృద్ధి విషయంలో అధికార ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోందని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు,లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు నిధుల మంజూరులో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు.నిధుల నిలిపివేత: గ్రామాల్లో మురుగు కాల్వలు, సిసి రోడ్లు మరియు మంచినీటి సౌకర్యాల కోసం గతంలో మంజూరైన నిధులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం లేదని సోమిరెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి కుంటుబాటు: నిధులు లేకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించడం కూడా కష్టతరంగా మారిందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.రాజకీయ వివక్ష: కేవలం రాజకీయ కారణాలతోనే బీఆర్ఎస్ సర్పంచ్‌లు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామాలను విస్మరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు.సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు నమ్మి ఓట్లేసి మమ్మల్ని గెలిపించారు. కానీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మమ్మల్ని ఉత్స వ విగ్రహాలుగా మారుస్తోంది.బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన నూతన సర్పంచ్‌లకు, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల విషయంలో మొండిచేయి చూపుతోందనే ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోరు సర్పంచ్‌ల నిధుల మంజూరు వద్దకు వచ్చి ఆగిపోయింది. బిఆర్ఎస్ సానుభూతిపరులు సర్పంచ్‌లుగా గెలిచిన గ్రామాలకు నిధుల కేటాయింపులో ప్రభుత్వం వివక్ష చూపుతోందని, కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచిన గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు ఎస్డిఎఫ్ వేగంగా అందుతుండగా, బిఆర్ఎస్ గెలిచిన గ్రామాల్లో ఫైళ్లు పెండింగ్‌లో పెడుతున్నారు.డ్రైనేజీలు, సిసి రోడ్లు, వీధి దీపాల వంటి అత్యవసర పనులకు కూడా నిధులు రాకపోవడంతో నూతన సర్పంచ్‌లు ప్రజలకు సమాధానం చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నామని,గెలిచిన ఉత్సా హంతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దామనుకుంటే, రూపాయి నిధులు రావడం లేదు. అధికార ఎమ్మెల్యే, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం ఉండటం లేదు. కేవలం బిఆర్ఎస్ ముద్ర ఉండటమే మాకు శాపంగా మారింది".ఏది ఏమైనా, అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న ఈ ఖినిధులఖి పోరులో సామాన్య గ్రామస్థులు అభివృద్ధికి దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.అభివృద్ధికి పార్టీల రంగు పులమడం సరికాదు. వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎంపీ చామల మర్యాదపూర్వక భేట

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కలెక్టరేట్ కార్యాలయాల్లో జరిగిన ఈ భేటీలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఎంపీ సమగ్రంగా చర్చించారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. జిల్లాకు కేంద్ర నిధులు సమకూర్చేందుకు తాను అవసరమైన సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు.జిల్లాలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి పనుల పురోగతి వంటి అంశాలపై చర్చించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు..జిల్లాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఎంపీ స్పష్టం చేశారు. ఈ భేటీ జిల్లా అభివృద్ధికి మరింత ఊతమిస్తాయని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి27**



నిడమనూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మండలంలోని అన్ని గ్రామాలలో కళ్యాణి లక్షి ్మ షాది ముబారక్ చెక్కులను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి లబ్ధిదారులకు 49మంది మహిళలకు చెక్కులను పంపిణీ చేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల ఆడబిడ్డల కళ్ళలో ఆనందం చూపడమే ప్రభుత్వ లక్ష ్యమని ఆయన అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. మహిళల కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తుందని ఎంతటి ఖర్చుకైనా ప్రభుత్వం ముందువరుసలో ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నందికొండ మట్టారెడ్డి, నిడమనూరు సర్పంచ్ సంధ్యా శ్రీనివాస్, సర్పంచ్ లోహిత్ రెడ్డి, కొండ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బుర్రి వెంకటేశ్వర్లు, బైరెడ్డి వల్లపు రెడ్డి, గడ్డం గోవిందరెడ్డి, ఆర్ కృష్ణ, చరక శ్రీను, కోట్ల సైదయ్య, తరి,నాగయ్య, మేరెడ్డి వెంకటరమణ, పోలే డేవిడ్ దేవి రెడ్డి నాగిరెడ్డి, బత్తుల అశోక్, తీగల వెంకటేశ్వర్లు, దుబ్బాకుల రామ్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, పోలే రవి, డిటి హరిచంద్ర ప్రసాద్, ఆర్ ఐ ఆఫీజ్, ఈశ్వర్, జిపిఓ నజీర్, సైదులు, ప్రసాద్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు మంత్రి స్పష్టమైన దిశానిర్దేశం



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిను హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై మంత్రి పలు కీలక సూచనలు చేశారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా పారదర్శకంగా అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా పేదలు, రైతులు, బలహీన వర్గాలకు ప్రభుత్వ ప్రయోజనాలు ఎటువంటి అవినీతి, ఆలస్యం లేకుండా అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన, రహదారులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, ప్రజలకు అవసరమైన సేవల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంచే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేలా క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్‌లు నిర్వహించాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులతో సమన్వయం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన ద్వారా జిల్లా అభివృద్ధికి కొత్త దిశ ఇవ్వాలని సూచించారు.జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం ఒక గొప్ప బాధ్యత అని పేర్కొన్న మంత్రి, ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష ్యంగా తీసుకుని అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిరక్ష ్యం సహించబోదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో పూర్తి స్థాయిలో కృషి చేస్తానని మంత్రికి హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించి జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# పాపం పంచాయతీ కార్యదర్శులు..

## ... ఎంపీఓ వ్యవహారంతో ఇద్దరు ఇతర మండలాలకు డిప్యూటేషన్...

.. రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాజాపేట మండలంలో పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారింది. కంచ చేను మేసినట్లుగా ఎంపీవో వ్యవహార శైలి ఉండడంతో ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు ఇతర మండలాలకు డిప్యూటేషన్ గా వెళ్లారు. అప్పటికే ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు రెండు గ్రామాల చొప్పున బాధ్యతలు చేపడుతుండగా మూలిగె వాడిపై తాటి పండు పడినట్లు పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారింది. అర్థరహిత బాధ్యతలు అప్పజెప్పడంతోపాటు పర్యవేక్షణ లేకుండానే సరైన సూచనలు ఇవ్వకుండానే ఎంపీ ఓ బాధ్యతా రాహిత్యంగా పనిచేస్తున్నారు. మింగలేక కక్కలేక అన్న చందంగా పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ నుంచి చేపట్టాల్సిన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆర్థిక భారం వారిపై మోపుతున్నారు. ఎంపీ ఓ కు భయపడుతూ తప్పని పరిస్థితుల్లో ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులకు రిలీవ్ ఆర్డర్ ఇవ్వాలన్న, మండలంలో పంచాయతీ కార్యదర్శులుగా చేరాలన్న ఎంపీ ఓ ఎంపీడీవోలకు చేయి తడిపాల్సిందే అన్నట్లుగా వ్యవహారం నడుస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంపీ ఓ ఎంపీడీవోలు సెలవులు నమస్కారం వాడుకుంటే ఒక రకం ఇతరులు వాడుకుంటే మరో రకంగా రాజపేట మండల పరిషత్ కార్యాలయం నిర్వహణ కొనసాగుతుంది అనే విమర్శలు వస్తున్నాయి. జెడ్పి సీఈవో సైతం ఎంపీ ఓ ఎంపీడీవో చేస్తున్న పొరపాట్లు తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా రాజపేట మండల పరిషత్ కార్యాలయం నిర్వహణ గాడి తప్పిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి ప్రక్షాళన చేయాలని అ ఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు వీల్ చైర్లు బహుకరణ..



కోదాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు మఠంపల్లి వివేకవర్ధని పాఠశాలకు చెందిన 1996 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ గెట్‌టుగెదర్ వేడుకను పురస్కరించుకుని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు స్ట్రెచర్, 2 వీల్ చైర్లను బహుకరించారు. శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సూపరిండెంట్ దశరథకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని, పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ, ఆసుపత్రి సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు పల్లె బాబు,రూబెన్, చలమారెడ్డి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే చర్యలు తప్పవు



అనంతగిరి ఫిబ్రవరి 27 ప్రభాత వార్త:

మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారణంలేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని,దానితో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు.మైనర్స్ డ్రైవింగ్ చేయడం వలన ఎన్నో ప్రాంతాల్లో అనేక ప్రాణాలు పోయాయనీ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు.మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు అవుతాయని అన్నారు.తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందన్నారు.పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు.మైనర్ డ్రైవింగ్ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

## రాజేష్ మృతదేహానికి ఎయిమ్స్ వైద్యుల రీపోస్టుమార్టం.



కోదాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

కోదాడ పట్టణంలో సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ మృతి కేసులో శుక్రవారం కీలక ఘట్టం ముగిసింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీబీనగర్ ఎయిమ్స్ వైద్య నిపుణుల బృందం కోదాడలో రాజేష్ మృతదేహానికి పునః శవపరీక్ష నిర్వహించింది. ఎయిమ్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ప్రగ్నేష్ పార్మర్ నేతృత్వంలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్వినిలతో కూడిన బృందం ఈ ప్రక్రియను పూర్తి చేసింది. మూడు రోజులలో పోస్టుమార్టం నివేదిక అన్ననున్నట్లు తెలిపారు. డీఎస్పీ జి. రవి పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వరలక్ష్మి మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే బొల్లం

మునగాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



:తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్ల వరలక్ష్మి(94 )మృతి అత్యంత బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఆమె పార్థివ దేహాన్ని ఆయన సందర్శించి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వరలక్ష్మి పార్థీవదేహాన్ని సందర్శించి ఆమె మృతదేహం పై పార్టీ జెండా ను కప్పి జోహార్లు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ మునగాల పరగాన ప్రజా పోరాటాల నిర్వహణలో రఘునాథం నిర్వహించిన ఉద్యమాల లో వరలక్ష్మి సహకారం మరువలేనిది అని అన్నారు .రఘునాథం అజ్ఞాతంలో ఉన్నప్పుడు 9 మంది సంతానంతో తన కుటుంబాన్ని పోషిస్తూ అటు ఉద్యమానికి ఇటు కుటుంబానికి వారధిగా నిలిచిన ఉద్యమ శ్రేయోభిలాషి వరలక్ష్మి అన్నారు, పార్టీల నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం, రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు , విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అర్వపల్లి శంకర్, ఒరుగంటి రవి,కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండ సత్యనారాయణ, గిరి, అనసూయ, శ్రీదేవి, విజయలక్ష్మి, శారద, పద్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు.....



రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాజాపేట మండలం రేణికుంట శివారులోని శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రోజు ఘనంగా ముగిసాయి. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలం నివేదన తీర్థ ప్రసాద గోష్టి శాంతి పాఠం చతుస్థానార్చన శ్రీ సుదర్శన నరసింహ ద్వారా బలిహరణ పూర్ణాహుతి, మూర్తి కుంభ ఉద్వాసన అష్టోత్తర శత కలశ స్తపనం మూర్తి కుంభ ప్రోక్షణ చక్రస్నానం నివేదన మంగళ శాసనం తీర్థ ప్రసాద గోష్టి విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం దేవతో ద్వాసనం ద్వాదశ ఆరాధన శ్రీ పుష్పయాగం సతాహరణ ధ్వజ అవరోహణ నివేదన మంగళ శాసనం మహదాశీర్వచనం రుత్విక్ సన్మానము తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు చివరి రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా జరిగాయి. ఆలయ ట్రస్ట్ సభ్యులు వట్టం రాఘవేందర్ గుప్త , కూర బద్రీనాథ్ గుప్త, సూది రెడ్డి నాగిరెడ్డి, సమ్మెట శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలు పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించారు.

## సిపిఐ నేత వర్ధంతి,



రాజాపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :

రాజపేట మండలంలో పాము కుంట గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గట్టు గల ఎల్లయ్య 22వ వర్ధంతి సభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గట్టు గల ఎల్లయ్య స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం సాగిన పోరాటంలో ఎల్లన్న పాల్గొన్నారుని,ఇళ్ల స్థలాల కోసం సాగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సాగించిన భూ పోరాటంలో పాల్గొని భూమిని నిరుపేదలకు భూమిని పంచిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, మూలపోచయ, దొంతి సారంలక్ష్మిపతి,గట్టు గల ఎల్లయ్య కుటుంబ సభ్యులు బాబురావు, జానయ్య, గ్రామస్తులు ఎల్లయ్య వెంకటపురం రమేష్ మాచర్ల నరసయ్య కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



మోటకొండూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కీ.శే.,చాడ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు చాడ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర బాలగంగాధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణరెడ్డి, నిశాంత్ రెడ్డి,గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,ఉపసర్పంచ్ పెలిమెల్లి భూమయ్య,పాలకవర్గ సభ్యులు, ఏ ఏ పి సి చైర్ పర్సన్ మమత,జక్కా యాదిరెడ్డి,ఫైళ్ళ యాదిరెడ్డి, చాడ సుఖనందన్ రెడ్డి,పబ్బతి కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి,అబ్రహం,వెంకటేశ్వర్లు,సత్యం ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సెంటర్ పనుల ప్రారంభంలో ప్రోటోకాల్ ఉల్లంఘన

## పనులను ప్రారంభించిన సర్పంచ్ భర్త,తహసీల్దార్,వైద్యాధికారి... జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్న గ్రామస్తులు





చండూర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: ప్రోటోకాల్ పాటించకుండా హెల్త్ సెంటర్ పనులకు శంకుస్థాపన చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూతరాజు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండలపరిధిలోని గుండ్రపల్లి క్లస్టర్ ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి ప్రభుత్వం నుండి 20లక్షల రూపాయలు మంజూరు కాగా, ఇట్టి పనులను గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉష లేకుండానే ఆమె భర్త, తహసీల్దార్ రమాకాంత్, మండల వైద్యాధికారి మాసరాజులు పోలీస్ పహారలో ప్రారంభించటంపట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీని పరిధిలోని కస్తాల, ఉడుతలపల్లి, పడమటితాల్ల సర్పంచులు, గుండ్రపల్లి గ్రామంలో ఉన్న మిగిలిన ప్రజా ప్రతినిధులుగానీ సంబంధిత ఇంజినీరినీరింగ్ అధికారులుగాని, పంచాయతీ సెక్రెటరీ లేకుండా బిఆర్ఎస్‌పార్టీకి చెందిన నాయకులు అనిల్‌రావుతో కలసి శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించారని ఆరోపించారు. ప్రోటోకాల్ పాటించకుండా శంకుస్థాపన చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# స్టోన్ క్రషర్స్,రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ కు మొగలాయికోట ప్రజలు వినతి



అనంతగిరి ఫిబ్రవరి 27 ప్రభాత వార్త: పంచరాయు స్టోన్‌క్రషర్స్, విగ్నేశ్వర రైస్ మిల్లుతో ఇబ్బందులు పడుతున్నామని మండల పరిధిలోని మొగలైకోట గ్రామస్థులు జాయింట్ కలెక్టర్ సీతారామారావు వినతి పత్రాలు అందజేశారు. మొగలైకోటలోని గ్రానైట్స్ పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామారావుకు స్థానికులు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ శివారులోని శ్రీ సత్యనారాయణ, సత్యనారాయణ రఫ్‌స్టోన్, రోడ్‌మెటల్ క్వారీ క్రషర్స్ ద్వారా దశాబ్దాలుగా తీవ్రమైన కాలుష్యంతో నరకం అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీరోజు బ్లాస్టింగ్‌లు, ఇళ్లను కప్పేస్తున్న రాతిపొడి, రోడ్లపై ఇష్టారాజ్యంగా తిరిగే లారీలు, టిప్పర్లతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. పేలుళ్ల చప్పుళ్లకు రాత్రిపూట నిద్ర పట్టడం లేదని, ఇళ్ల గోడలకు పగుల్లు వస్తున్నాయని, ఇండ్లలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఖరాబు అవుతున్నాయన్నారు. అదేవిధంగా భూగర్భ జలాలు అడుగంటుతుండటంతో వ్యవసాయం కనుమరుగైందన్నారు. మైనింగ్‌తో కొందరు పెద్దలు రూ. కోట్లు కొల్లగొడుతూ గ్రామానికి పైసా సాయం చేయలేదని మండిపడ్డారు. నిబంధనలను వ్యతిరేకంగా తమకు కేటాయించిన దానికంటే ఎక్కువ విస్తీర్ణంలో, ఎక్కువ లోతులో మైనింగ్ చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా గ్రామ శివారులోని విగ్నేశ్వర రైస్ మిల్లు నుండి వెలువడే అధిక దుమ్ము, ధూళి, వరి పొట్టు కారణంగా చ ే ు ట ు ు ్ ే క ే ె ల నివాసితులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునామని, మిల్లు నుండి వెలువడే కాలుష్యం వల్ల వాహనాలపై దట్టమైన పొర పేరుకుపోవడం, శ్వాసకోశ సమస్యలతో కాలుష్యం వంటి తీవ్ర ఆరోగ్య/పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. క్రషనర్లు, స్టోన్‌మైనింగ్ తోపాటు రైస్ మిల్లును నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానికుల వినతి పత్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ సూర్యనారాయణకు దీనిపై పూర్తి విచారణ చేపట్టి నివేదిక పంపాలని ఆదేశించారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఉండాలి



ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త : పేదరిక నిర్మూలన, ఆరోగ్య సేవల విస్తరణ, మహిళా సాధికారత, డిజిటల్ చేర్పు వంటి కీలకరంగాల్లో గణనీయ పురోగతి సాధించడం 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఉండాలని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం పేర్కొన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో, సోషల్ సైన్సెస్ ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి.సురేష్ లాల్ అధ్యక్షతన ఫిబ్రవరి 26-27 తేదీలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు "ఇంటిగ్రేటింగ్ ఎస్‌డీజీస్ ఫర్ వికసిత్ భారత్ 2047 అచీవ్‌మెంట్స్ అండ్ పాత్‌వేస్" ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, వివిధ శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. యువత, మహిళలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆచార్య టి. మనోహర్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ సాధన కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా, సమానత్వం, పర్యావరణ సమతుల్యత, సామాజిక న్యాయం, సాంకేతిక ప్రగతి సమన్వయంతో కూడిన సమగ్ర అభివృద్ధిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు, యు.జి.సి సమన్వయ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎస్‌డీజీఎస్ లక్ష్యాలను దేశ జాతీయ అభివృద్ధి అజెండాతో సమన్వయం చేసుకుని 2047 నాటికి వికసిత్ భారత్ సాధన దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.స్వర్ణలత, తెలుగు విభాగాధిపతి డా. ఎం. లింగయ్య, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డా. సంకినేని వెంకటయ్య, చరిత్ర విభాగాధిపతి డా. చిలువేరు రాజ్‌కుమార్, జర్నలిజం విభాగాధిపతి డా.సంగాని మల్లేశ్వర్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డా. ఆకుతోటి శ్రీనివాసులు, ఇంగ్లీష్ విభాగాధిపతి డా.ఆర్.మేఘనా రావు, లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డా.బి.రాధికా రాణితోపాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఏ.ఎమ్.ఆర్ లో మెడికల్ క్యాంపు..



.మల్హర్ రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవా

మండల కేంద్రమైన తాడిచర్ల లో ఉపరితల బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎమ్ ఆర్ సంస్థలో శుక్రవారం కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



ఆదేశాల మేరకు కంపెనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ మరియు హెచ్‌ఆర్ డీజీఎం రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన ఫార్ప్యాన్ మెడ్ కేర్ హాస్పిటల్ కి సంబంధించిన కార్డియాలజిస్ట్ మెడికల్ ఆఫీసర్స్ కంపెనీలో కార్మికులకు మరియు అధికారులకు గుండెకు సంబంధించిన వైద్యపరీక్షలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు కార్మికులు తమ ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలని యోగ, వ్యాయామం చేస్తూ ఒత్తిడిని జయించాలని సూచించారు. మెడికల్ క్యాంపు నిర్వహణపై కార్మికులు మరియు ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్ప్యాన్ మెడ్ కేర్ క్యాంపు ఇన్చార్జి గజవెల్లి గణేష్ సిఎస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్ నారమల్ల నవీన్ మరియు హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# రవాణా సౌకర్యాలను విస్తరించడమే ప్రభుత్వ ధ్యేయం..

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## నూతన బస్సు సర్వీసును ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

గణపురం నుండి హైదరాబాద్ వరకు నూతన బస్ సర్వీసును భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా శుక్రవారం గన్పూర్ బస్ స్టాండ్ లో ప్రారంభించారు. గన్పూర్ బస్ స్టాండ్‌లో నిర్వహించిన నూతన బస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో



పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ నగరానికి రాకపోకలు సులభతరం చేయడం లక్ష్యంగా ఈ సర్వీసును ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, వైద్య సేవలకు వెళ్లే ప్రజలు తదితరులకు ఈ సర్వీసు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో రవాణా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. జిల్లా ఎస్పీ సంకీర్త్ ప్రయాణికులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బస్సులో ప్రయాణించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

పేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆధీనంలో ఉన్న ఇండ్లను కుల్చడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ని వెలుగుమట్లలో గత పది సంవత్సరాలుగా భూదాన్ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్న పేదలపై రెవిన్యూ యంత్రాంగం, పోలీసు బలగాలు దాడి చేసి పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య అన్నారు. పేదల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ వైఖరి మారకపోతే రాష్ట్ర ప్రభుత్వ పీటలు ప్రజలు కదిలించడం ఖాయమన్నారు. కూల్చిన ఇండ్ల స్థానంలో పేదలకు ఇండ్లుకు పట్టాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసుల, రెవిన్యూ అధికారుల దాడి మూలంగా సర్వం కోల్పోయిన నిరాశరాయులు అయినా వారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి యాప్ ద్వారా కాకుండా సొసైటీల ద్వారా యూరియా పంపిణీ చేయాలన్నారు. రైతాంగానికి వెంటనే రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని



పిలుపునిచ్చారు. వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా దళిత, గిరిజన తండాలలో తాగునీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. గ్రామీణ, పట్టణ కేంద్రాలలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలైన స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలుకు సిద్ధం కావాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్షి ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కో లిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాల శ్రీకాంత్, జె.నరసింహారావు, కందాల శంకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మ, దండ వెంకటరెడ్డి, షేక్ సైదా, కొప్పుల రజిత, జూలకంటి విజయలక్షి ్మ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పులుసు సత్యం, బెల్లంకొండ సత్యనారాయణ, వట్టపు సైదులు, మిట్ట గనుపుల ముత్యాలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పరిశీలన

**నూతనకల్.... ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

...మండల పరిధిలోని సోమ్లా తండా, దిర్శనపల్లి గ్రామాలను శుక్రవారం సెంట్రల్ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బృందం సభ్యులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత మూడు సంవత్సరాల నుండి చేసిన పనుల పురోగతిని ప్రత్యక్షంగా క్షేత్ర సందర్శన చేసి పరిశీలించారు. సోమ్లా తండా సమీపంలోని కందగట్ల గుట్టపై చేసినటువంటి కందకాల పనులను పరిశీలించి అక్కడి కూలీలతో మాట్లాడి జరిగిన పనిపై సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో పెంచినటువంటి నర్సరీనీ, వివో బిల్డింగ్ పనులను పరిశీలించి సంబంధిత మండల సిబ్బందిని అభినందించారు. ఇలాంటి మంచి పనులు కూలీలకు ఉపయోగపడుతూ, గ్రామానికి ఉపయోగపడే పనులను ఇంకా మరెన్నో చేయాలని సూచించారు. అనంతరం దిర్శనపల్లి గ్రామంలో చేపట్టిన పీడర్ కాలువను, రోడ్ల వెంట నాటిన మొక్కలను, చేపల చెరువును పరిశీలించి చెరువులో చేపలను పెంచుతున్నారా లేదా అనే విషయాన్ని గ్రామ సర్పంచ్



పాండవుల లింగయ్యను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బృందం సభ్యులు సంజయ్ కుమార్, దిల్ కుష్ మీనా, సంజయ్ పాండే, జాగృతి రాయ్, వీరితోపాటు సిఆర్డి శ్యామల, అఖిద్ ఖాన్, సూర్యాపేట డిఆర్డిఏ డిఆర్డిఓ శిరీష, డిఎల్ పి ఓ నారాయణరెడ్డి, ఏపీడి పవన్ కుమార్, పి ఆర్ ఈ ఈ మాధవి, పి ఆర్ డిఈ లింగ్యా నాయక్, ఎంపీడీవో సునీత, పి ఆర్ ఏ ఈ కళ్యాణ్, ఏపీవో మామిడి శ్రీరాములు, టిఏ లు, పంచాయతీ కార్యదర్శులు, సోమ్లా తండా సర్పంచ్ గుగులోత్ దీప శంకర్ నాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కుల దూర అహంకార దాడులను ఖండించండి

**సిపిఎం మండల కార్యదర్శి బిక్షం.**

**. ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త.**




నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షత కారణంగా రజకుల కులస్తులపై దాడి చేసిన వారిని శిక్షి ంచాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ఆరోపించారు శుక్రవారం నాడు మండలంలో కూరేళ్ల గ్రామంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడిచిన కులాల వివక్షత ఇంకా కొనసాగుతుందని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై ఆయన విమర్శించారు మల్లన్న గుడిలో టికెట్ లేకుండా కుల అహంకారులు దాడి చేసి రెండు నెలల పసిపాపని ప్రాణాలు తీశారని ఆయన ఆరోపించారు దళితులు బీసీలు వెనుకబడిన వర్గాల జాతులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షి ంచి బాధ్యత కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య కొత్తూరు నవీను కోరేళ్ళ నాగయ్య మల్లయ్య సురేష్ సుమను రాజబాబు బక్కమ్మ సునీత తదితరులు

## గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

**రామన్నపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



పశువుల్లో సంభవించే గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని సర్నేనిగూడెం గ్రామ సర్పంచ్ గంగాదేవి స్వామి అన్నారు. మండలంలోని సర్నేనిగూడెంలోని వట్టివారిగూడెంలో ఫెర్టిలిటీ క్యాంప్ గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంతానోత్పత్తికి ఉపయోగపడని పాడి పశువులను పశువైద్యుల సూచనలతో వైద్యం చేయించి సంతానానికి ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిబిరంలో గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించారు. గర్భకోశ సంబంధిత వ్యాధులను గుర్తించి వైద్యం అందించారు. ఈ శిబిరంలో సుమారు 35 గేదెలకు 15 ఆవులను పరీక్షి ంచారు. 25 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జోత్స్న పశవైద్యాధికారిణి తుమ్మలగూడెం సుభాషిని, విఎల్ఓ, రాజేందర్, మల్లేష్, సురేష్, గోపాల మిత్రులు, శ్రీను సూపర్వైజర్ రైతులు వట్టి రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



**త్రిపురారం, ఫిబ్రవరి 27. ప్రభాతవార్త:.**

మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకుల పాఠశాల26 వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భారతితెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గిరిజన మారుమూల ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు చక్కని విద్యాబోధన అందించి క్రమశిక్షణ గల విద్యార్థులుగా తీర్చిదిద్దడంతోపాటు వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటంలో గురుకుల పాఠశాల ప్రధాన భూమిక పోషించిందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిని లోక్యా తండా ఏకగ్రీవ సర్పంచ్ నేణా వత్ జ్యోతి ని కార్యక్రమంలో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ మాలోత్ సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వారి ఆరోగ్య విషయాలలో తమ వైద్య సేవలు అందిస్తామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు

## మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం

**తుంగతుర్తి . ఫిబ్రవరి 27. ప్రభాతవార్త:.**



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి మాట్లాడుతూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలు చైతన్యవంతులు కావాలని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు చేసి కారణమైన తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .వాహనాలు ఇస్తే పిల్లలకు సరదా కాస్త విషాదం అవుతుందని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు ఇవ్వకూడదని కోరారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే వారిపై వారిని ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:**

మున్సిపల్ కేంద్రంలో ఇటీవల కాలంలో పదో వార్డుకు చెందిన మన్నం వెంకన్న అనారోగ్య కారణంగా మృతి చెందగా వారి కుటుంబానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిత శ్రీనివాస్ గౌడ్ సహకారంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీకాంత్ గౌడ్, బొడిగె సాయి గౌడ్, చెక్క సాయికుమార్ ముదిరాజ్, మన్నం సైదులు తదితరులు పాల్గొన్నారు